సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






సోమవారం 16, డిసెంబర్ 2024 | 8 పేజీలు


# సంత హోల్ సేల్ మార్కెట్లో అగ్ని ప్రమాదం

**సుమారు రూ.4 లక్షల ఆస్తి నష్టం అంచనా**



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణంలోని సొంత మార్కెట్లోని హోల్ సేల్ వ్యాపార సముదాయంలో ఆదివారం ఉన్నట్టుండి అగ్నిప్రమాదం జరిగింది . ఈ అగ్నిప్రమాదంలో కంప్యూటర్లు, ల్యాప్ ట్యాప్, ఇన్వర్టర్లు, సోఫా సెట్లు, ఇతర ఫర్నిచర్ సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

2లో

# లేనివి ఉన్నట్టు... ఇదోరకం కనికట్టు?

- అధికారులు పక్షపాత వైఖరి వీడాలంటున్న గిరిజనులు
- భూములే లేకుండా సర్వే ఎలా?
- ఉమ్మడి పంచాయతీలో రెండు సొసైటీలు?
- ఇసుక రీచ్ కోసం పోటీపడుతున్న రెండు సొసైటీలు



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** అడిగేవారు లేకపోతే కొందరు అధికారులు లేనివి ఉన్నట్లుగా చూపిస్తారనడంలో అతిశయోక్తి లేదు. వాళ్ళు తలచుకుంటే కబ్జాలను క్రమబద్ధీకరణ చేయగలరు సంతకాలతో క్వారీలను సృష్టించగలరు. చేసిన తప్పులు బయట పడితే అబ్బే మాకేం తెలియదు అని మరొక శాఖ మీదికి నెట్టి వేసే చాతుర్యం కూడా వాళ్ల సొంతం. వివరాల్లోకి వెళ్తే చర్ల మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో ఐదు గ్రామాలు ఉన్నాయి. 2020 వ సంవత్సరం ఐదు గ్రామాల ప్రజలు 429 మంది సభ్యులతో గిరిజన సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి 2022వ సంవత్సరంలో ఇసుక క్వారీ నిర్వహణకు అనుమతులు పొందారు. అనివార్య కారణాలవల్ల ఇసుక క్వారీ మొదలవకుండానే అనుమతుల కాలపరిమితి ముగిసింది. కాగా అదే గ్రామపంచాయతీలోని చీమలపాడు గ్రామం నుండి 2024లో 22 మంది సభ్యులతో మరొక సొసైటీని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ సొసైటీ ద్వారా చీమలపాడు గిరిజనులకు ఇసుక రీచ్ మంజూరు చేయమని కోరుతున్నారు. అయితే కొయ్యూరు గ్రామపంచాయతీలో ముందుగా ఏర్పాటు చేసిన సొసైటీలోని సభ్యులంతా గోదావరి పరివాహక ప్రాంతంలో అసలు రెవిన్యూ భూములే లేని చీమలపాడు గ్రామానికి ఇసుక రీచ్ ను ఎలా కేటాయిస్తారని ప్రశ్నిస్తున్నారు.

వివరాలు 2 లో..





# ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**ఎల్ వి ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ...**

6లో




# శ్రీ చైతన్య పాఠశాల క్రీడల బహుమతి ప్రధానోత్సవం

**సూర్య ప్రతినిధి ఖమ్మం :** శ్రీ చైతన్య వార్షిక క్రీడా ఉత్సవాలలో భాగంగా ముగింపు కార్యక్రమం లో శనివారం రాత్రి స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు పండగ వాతావరణం నెలకొంది దీనికి ముఖ్యఅతిథిగా చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ చక్కటి ఉత్సాహ వాతావరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్రీడల్లో పాల్గొని మానసిక ఆనందాన్ని పొందారు అని అన్నారు. శారీరకంగా దృఢంగా ఉంటే మానసికంగా కూడా సంసిద్ధులుగా తయారవుతారని తెలియజేశారు.

2లో



# జిల్లాలో పర్యటించిన రైన్ వాటర్ ప్రాజెక్ట్, స్టూడియో పంచతంత్ర బృందాలు

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చొరవతో రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం, స్టూడియో పంచతంత్ర బృందం ఆదివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా బృందాలు ముందుగా కిన్నెరసాని అభయారణ్యం ను సందర్శించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సభ్యులకు కిన్నెరసాని లో ప్రత్యేకతల గురించి పర్యాటక రంగం అభివృద్ధి కోసం చేపడుతున్న పనులు, తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్‌లో బోటులో ప్రయాణించి ఆనంద ద్వీపంను సందర్శించారు. డ్రోన్ కెమెరా ద్వారా కిన్నెరసాని అభయారణ్యం అందాలను బృంద సభ్యులు వీక్షించారు.

2లో



# అప్పులపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా?

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్**

7లో

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పెంట్లం గ్రామ శివారులోని పామాయిల్ తోటలో ఆదివారం పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు పేకాట సావరం పై దాడి చేసారు. ఈ దాడులలో ఆరు మందిని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వారి వద్ద నుండి రూ 51550 లు, 51 పేకా ముక్కలు, 4 బైకులు, 6 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్టార్ స్పోర్ట్స్ కానిస్టేబుల్లు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల క్రీడల బహుమతి ప్రధానోత్సవం

మొదటి పేజీ తరువాయి

దీనిలో భాగంగా సీనియర్ జూనియర్ విభాగాలలో బాలురు, బాలికలకు విడివిడిగా కబడ్డీ, కోకో ,వాలీబాల్, త్రో బాల్, క్యారమ్స్, చెస్, అథెంటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ, భద్రాచలం, మహబూబాబాద్, మధిర, సత్తుపల్లి, మరియు ఖమ్మం లోని వివిధ బ్రాంచీల నుండి విద్యార్థుల హాజరుకాగా అన్ని విభాగాలలో ఖమ్మం పట్టణంలోని మమతా రోడ్డు నందుగల శ్రీ చైతన్య ఒలంపియాడ్ పాఠశాలకు ఓవరాల్ ఛాంపియన్షిప్ దక్కించుకోగా, ఖమ్మంలోని శ్రీ చైతన్య సీబీఎస్సీ బ్రాంచ్ గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏజీఎం చేతన్ మాధుర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ విధంగా క్రీడలు నిర్వహిస్తూ విద్యార్థులలో విద్యతోపాటు, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం మా విద్యాసంస్థల ప్రధానో ద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ.జి.ఎం. జయప్రకాష్ ప్రిన్సిపల్స్ టి.ఎల్.ఎన్.శర్మ నాగప్రవీణ, ఏడుకొండలు, నీరజ, మురళీమోహన్, రవికుమార్, విజయకుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంత హెూల్ సేల్ మార్కెట్లో అగ్ని ప్రమాదం

మొదటి పేజీ తరువాయి





హెూల్ సెల్ వ్యాపార సముదాయానికి పక్కనే బాత్రూం ఉండటంతో ఒక కాకి వచ్చి అక్కడ వాలినట్లు తెలిసింది. దీంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి, పక్కనే ఉన్న వ్యాపార సముదాయానికి వ్యాపించినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఘటనా స్థలంలో కాకి మృతి చెంది ఉండడానికి కూడా అగ్నిమాపక సిబ్బంది, హెూల్ సేల్ వ్యాపారస్తులు గమనించారు. ఆదివారం సంతకావడంతో కొత్తగూడెం పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు పెద్ద సంఖ్యలో ఇక్కడికి చేరుకుంటారు. అయితే అగ్ని ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది ఘటన జరిగిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంది.

# చిన్నారులు సాంస్కృతిక పోటీల్లో రాణించాలి

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాల పురుగులుగా మారుతున్నారని, అలాకాకుండా సాంస్కృతిక పోటీల్లో, క్రీడల్లో రాణించినప్పుడే వారు మానసికంగా ఉల్లాసంగా ఉంటారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్లో సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ప్రభు రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సూపర్ డాన్స్ – 9 సిరీస్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. అనంతరం కామేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు కేవలం పుస్తకాలకే పరిమితం చేస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల వారిలో దాగి ఉన్న కలలను బయటకు తీయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఆ ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణను ఇస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. డాన్స్ పోటీలకు విచ్చేసిన చిన్నారులను చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. ఎలాంటి బెరుకు లేకుండా చిన్నారులు అద్భుతంగా తమ నృత్యాన్ని ప్రదర్శించారని కొనియాడారు.

# లేనివి ఉన్నట్టు... ఇదోరకం కనికట్టు?

మొదటి పేజీ తరువాయి

ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం ముందస్తుగానే చీమలపాడు గ్రామానికి గోదావరిలో భూములు ఉన్నాయని తెలుపుతూ నివేదిక ఇవ్వడమే కాకుండా గోదావరిలో కోఆర్డినేట్స్ కూడా ఏర్పాటు చేశారు. దీంతో జిల్లా అధికారులు జాయింట్ సర్వే చేయడానికి రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులను పంపించారు. ఈ సమాచారం తెలిసి ఆగ్రహించిన కొయ్యూరు గ్రామస్తులు సర్వేను అడ్డుకున్నారు. రెవెన్యూ శాఖ ధ్రువీకరించకుండా చీమలపాడు గ్రామానికి గోదావరిలో భూములు ఉన్నాయని ఇరిగేషన్ శాఖ అధికారులు ఎలా చెబుతున్నారని ప్రశ్నించారు. 1995 యాక్ట్ ప్రకారం ఉమ్మడి గ్రామపంచాయతీలో రెండు సొసైటీలు ఏర్పాటు చేయడం విరుద్ధం. కానీ జిల్లా సహకార అధికారి కాసులకు కక్కుర్తి పడి రెండవ సొసైటీ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినట్లుగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అయితే గోదావరి తీరంలో రెవెన్యూ భూములే లేని చీమలపాడు గ్రామానికి ఇసుక రీచ్ ను పొందడానికి మంత్రిగారి మనుషులమంటూ మండల, జిల్లా స్థాయి అధికారులను మభ్యపెట్టి పనులు చేయించుకుంటున్నట్లుగా సమాచారం. గోదావరిలో భూములే లేని వారు ఈ సంవత్సరమే సొసైటీ ఏర్పాటు చేసినా వారికి ఆగమేఘాల మీద జాయింట్ సర్వే నిర్వహించి ఇసుక రీచ్ కేటాయించేందుకు ప్రయత్నాలు చేస్తూ అదే గ్రామపంచాయతీలో 420 మంది సభ్యులు ఉన్న సీనియర్ సొసైటీ ఇచ్చిన దరఖాస్తు ప్రకారం జాయింట్ సర్వే నిర్వహించడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కొయ్యూరు కు చెందిన శ్రీ సారలమ్మ గిరిజన మహిళా సహకార సంఘం సభ్యులు మండిపడుతున్నారు. వ్యవహారంలో మరికొన్ని ప్రభుత్వ శాఖల అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లుగా తెలుస్తోంది.

### అధికారులకు అంత అత్యుత్సాహమెందుకు? దుబ్బ రాజు (మాజీ సర్పంచ్)



గోదావరి ప్రాంతంలో రెవెన్యూ భూములే లేని చీమలపాడు గ్రామానికి ఇసుక రీచ్ ను మంజూరు చేయడానికి అధికారులు అత్యుత్సాహం చూపుతూ తప్పుడు నివేదికలు ఇస్తున్నారు. సీనియర్ సొసైటీ ఇచ్చిన దరఖాస్తును పక్కనపెట్టి ఈ మధ్యలోనే ఏర్పాటుచేసిన సొసైటీకి ఇసుక ర్యాంపుకు అనుమతులు వచ్చే విధంగా అధికారులు లాలూచీ పడడం సరికాదు. పక్షపాత వైఖరిని వీడాలి.

### నిజాలు నిగ్గు తేల్చాలి......పాయం సత్యనారాయణ



జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన గిరిజనులకు న్యాయం చేయాలని జిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ కోరారు. రేజింగ్ కాంట్రాక్టర్లతో లాలూచీపడి గిరిజనులకు అన్యాయం చేయొద్దు. చీమలపాడు గ్రామానికి గోదావరి ప్రాంతంలో రెవెన్యూ భూములు ఉన్నాయా లేవా అనే విషయం రెవెన్యూ అధికారులు బహిర్గత పరచాలి. తప్పుడు నివేదికల వల్ల గిరిజనుల మధ్య వైరం పెరిగే అవకాశం ఉన్నది.

# జిల్లాలో పర్యటించిన రైన్ వాటర్ ప్రాజెక్ట్, స్టూడియో పంచతంత్ర బృందాలు







మొదటి పేజీ తరువాయి

జింకల పార్కు, ప్రాజెక్ట్, బాతుల పార్క్ను పరిశీలించారు. అనంతరం కిన్నెరసాని ప్రాజెక్ట్ కేటీపీఎస్ కుడి కాలువలో పుట్టి ప్రయాణంను ప్రారంభించారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తదుపరి గోదావరి ఘాట్ ను సందర్శించారు. అనంతరం భద్రాచలం ఐటీడీఏ పరిధిలో నిర్మిస్తున్నటువంటి గిరిజన మ్యూజియం ను సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు, గిరిజనులు ఉపయోగించే వస్తువులు, గిరిజనుల ప్రత్యేక వంటకాల గురించి బృందాలకు కలెక్టర్ వివరించారు. దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల రామాలయం, నార చీరల ప్రాంతం సందర్శించి అక్కడి స్థల పురాణం, ప్రత్యేకతలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బుజ్జిగుప్ప నారాయణరావుపేట గ్రామంలో బృంద సభ్యులు పర్యటించారు. అక్కడ పాతకాలం ఇళ్లను పరిశీలించి,కోయ భాష, గిరిజన సాంస్కృతి, కొమ్ము డాన్స్, వెదురుతో చేసిన కళాకృతుల గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నారాయణరావుపేటలోపర్యాటకరంగా అభివృద్ధిలో భాగంగా పర్యాటకులు గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకునేందుకు వీలుగా పర్యాటకులు బస చేయడానికి వెదురుతో నిర్మిస్తున్నటువంటి ఇళ్లను, కోయ సంస్కృతి సాంప్రదాయాలు తెలియపరిచేలా చేపడుతున్న నిర్మాణాల గురించి బృంద సభ్యులకు అధికారులు వివరించారు. స్థానిక గిరిజనులతో ముచ్చటించి పర్యాటకరంగా తమ గ్రామం ఎలా అభివృద్ధి చేసుకోవాలో పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి చాటుకున్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)**– బిజెపి మాజీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని తన వాహనంలో ఇల్లందు ఏరియా ఆస్పత్రికి తరలించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని 13 నెంబర్ బస్తికి చెందిన వ్యక్తి కోయగూడెం ఓసి లో కాంట్రాక్ట్ లేబర్ పని చేసుకుని వాహనంపై ఇల్లందుకు వస్తూ ఉండగా మార్గమధ్యలో బొజ్జలగూడెం సమ్మక్క గద్దల వద్ద ఆకస్మాత్తుగా కోతి అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. గుంపుగా జనాలను చూసి ఇల్లందు మీదిగా పాల్వంచ వెళుతున్న మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చూసి తన కారు ఆపి గాయాలతో ఉన్న వ్యక్తిని కారులో ఎక్కించుకొని ఇల్లందు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ఆస్పత్రి డాక్టర్ వ్యక్తిని పరిశీలించి చనిపోయారు అనేసరికి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చాలా బాధపడ్డారు. 108 కి ప్రమాదం జరిగిన ప్లేస్ నుంచి చాలామంది ఫోన్ చేసిన వాహనాలు అందుబాటులో లేవని చెప్పడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు



లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. పాల్వంచ పట్టణ అధ్యక్షుడు రాపాకా రమేష్ . దినేష్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 16, డిసెంబర్ 2024

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొన్న 21 వార్డు కౌన్సిలర్ మాదా సత్యవతి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన లో భాగంగా స్థానిక 21 వ వార్డు కౌన్సిలర్ మాదా సత్యవతి ఆధ్వర్యంలో సర్వే బృందంతో పాటు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు సేకరించారు.ఇండ్లు ఉండి పట్టాలు లేనివారు కొందరు, ఇంటి స్థలాలు గ్రామపంచాయతీ లో ఉన్నవారు కొందరు, ఇలా అందరి ఇండ్లను సర్వే నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా సత్యవతి పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 6గ్యారంటీ లను ఎంత భారమైనా అర్హులైన ప్రతి బీదవారికి వారికీ 5లక్షలరూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే విధంగా ప్రభుత్వం సహకరిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి రాజశ్వర్ రావు,శివ, పి.పురుషోత్తం వార్డ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం పునః స్థాపన

### కృతజ్ఞతలు తెలిపిన సతీష్ ఖండెల్వాల్



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** భారతదేశంలో ఉక్కుమనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఇల్లందు పట్టణంలోని ఆమ్ బజార్లో పునః స్థాపించినందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఖమ్మం డిఇఓ వెంకటేశ్వర చారి కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్, ఇల్లెందు మున్సిపల్ చైర్ పర్సన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ,వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి లను సంఘసంస్కర్త సామాజికవేత్త బాబా హర్దేవ్ సింగ్ విచార్ మంచ్ రాష్ట్రఅధ్యక్షులు గాయత్రి పరివార్ డాక్టర్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రకం శ్యాంబాబు, ఉన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** గ్రూప్- 2 పరీక్షల నిర్వహణ లో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నందు వల్ల సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి కలెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు ఇవ్వడానికి రావద్దని తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** గుండాల మండల కేంద్రంలో ఆర్ఎంపి వైద్యుడు ఎండి మహమూద్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణానికి చెందిన ఇండియన్ ఆప్టికల్స్ ఏర్పడి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా గుండాల గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం విజయవంతం అయ్యింది.ఈ శిబిరానికి 150 మంది హాజరయ్యారు. వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,50 శాతం డిస్కౌంట్‌కి కళ్ళ అద్దాలు ఇండియన్ ఆప్టీ కల్స్ ఫౌండర్ ఉమర్ ఆధ్వర్యంలో డిఈఓ నాగలక్ష్మి నేతృత్వంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం డి అలిమ్,కోటి,వంశి పాల్గొన్నారు.

## సమాజ హితం కోసం రంగనాథ్ మరిన్ని రచనలు చేయాలి

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర.

### "ప్రాణం తీసిన పైసలు" పుస్తకాన్ని కేసిఆర్‌కు అంకితం ఇచ్చిన రంగనాథ్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** సుదర్శనం రంగనాథ్ రాసిన ప్రాణం తీసిన పైసలు కథా సంపుటి పరిచయ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మంలో కలిసి వారికి పుస్తకాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పుస్తకాన్ని పరిశీలించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఈ పుస్తకం అందటం ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈ పుస్తకాన్ని సింగరేణి అభివృద్ధి ప్రదాత గా భావించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అంకితం చేయడం చూసి మరింతగా సంతోషించానని ,నిజంగా కేసీఆర్ సింగరేణి కార్మికులకు కల్పించిన హక్కులు సింగరేణి చరిత్రలో ఎవ్వరూ ఇవ్వలేదని, ఒక్క డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ హక్కు చాలు వారి చిత్త శుద్ధికి, కార్మికుల పట్ల వారి గల ప్రేమకు తార్కాణమన్నారు. ఒక సింగరేణి కార్మికుడిగా టిఆర్ఎస్ పార్టీ సేవకుడిగా కుటుంబ మార్గదర్శకుడిగారంగనాథ్ తన బాధ్యతను సమాజ బాధ్యతను పార్టీ బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చటాన్ని తెలుసుకున్న తను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. సాహితీ మాధ్యమం ద్వారా సమాజ హితం కోసం రంగనాథ్ మరిన్ని రచనలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి ఆకుల గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలి

### సీతారామ భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలి

### ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే వినతి పత్రం అందజేత



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని, సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు నష్టపరిహారం అందే విధంగా చూడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను కోరారు. జూలూరుపాడు మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నివాసంలో ఆదివారం కలసి వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే కు మండల సమస్యలను వివరిస్తూ మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని, తద్వారా మండల రైతులకు, మార్కెట్ కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన అన్నారుపాడు గ్రామ పోడు సాగుదారులకు నష్టపరిహారం అందేలా చూడాలని,గత కొన్నేళ్లుగా రైతులు పోడు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, వారికి న్యాయం చెయ్యాలని ఎమ్మెల్యే ను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లోని వాగ్దానాలను,ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. మండలంలోని లింకు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా జిల్లా నాయకులు బానోతు ధర్మ, ఎదులాపురం గోపాలరావు, మండల నాయకులు జవహర్లాల్, లోక్య, రైతులు బోడకా, సక్రు, బాలు, బద్రు, సరోజిని, రమణి, వీరు, రమేష్, వీరస్వామి, చిన్న,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ విధిగా ఇంటి నెంబర్లు తీసుకోవాలి

### స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు కార్యాచరణ

### 12 ,13, వార్డుల వారికి ప్రాధాన్యత

### చైర్మన్ దమ్మలపాటి, కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్




**ఇల్లందు,సూర్య (మేజర్ న్యూస్ )-** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ లు కేటాయించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేసిన సూచనల మేరకు మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. అందులో భాగంగానే మొదటగా 12 ,13 వార్డులలో అర్హులుగా ఉండి ఇంటి నెంబర్ లేనివారికి వెంటనే నెంబర్ ఇచ్చేందుకు ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ట్యాంకు ఆవరణలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడమైందని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ సిహెచ్ .శ్రీకాంత్ తెలిపారు. అనంతరం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అర్హులైన ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులై ఇంటి నెంబర్ లేని వారు తమ తమ డాక్యుమెంట్స్ అన్నీ తమ దగ్గర పెట్టుకొని మీ వార్డులో క్యాంపు ఏర్పాటు చేసినప్పుడు ఇంటి నెంబర్ కోసం అప్లై చేసిన వెంటనే ఇంటి నెంబరు కేటాయిస్తామని తెలిపారు. ఈ ఒక అవకాశాన్ని ఇల్లందు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే జారెను సన్మానించిన నాయకపోడు సంఘం నాయకులు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** నాయక్ పోడు వర్గానికి చెందిన మండల ఆడబిడ్డ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ నాయకుల వాసం శ్రీనివాసరావు, వాసం రాణికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను నాయకపోడు సంఘం నాయకులు ఆదివారం గండగులపల్లిలోని ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకుడు వర్గానికి ప్రాధాన్యతనిచ్చి నాయకుడు ఆడబిడ్డకు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అద్యక్షులు మచ్చల బుచ్చయ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఈ నెల 16వ తేదీన సీఎం కప్ జిల్లా తైక్వాండో జట్టు ఎంపిక పోటీలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** - ఈ నెల 16వ తేదీన కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో అండర్ 14 అండర్ 17 బాల, బాలికలకు తైక్వాండో జిల్లా జట్టు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులందరూ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని 16వ తేదీ ఉదయం 8 గంటలకు కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో రిపోర్ట్ చేయవలసిందిగా మొగిలి తెలియజేశారు.జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకి ఎంపికైన క్రీడాకారులు హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే సీఎం కప్ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు.ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వెయిట్ కేటగిరి వివరాలు వెల్లడించారు.సబ్ జూనియర్ వెయిట్ కేటగిరి బాయ్స్: 33,35,37,39,41... గర్ల్స్: 32,33,35,37,39... పుట్టిన తేదీ 2010 జనవరి 1 నుండి 2012 డిసెంబర్ 31 కలిగి ఉండాలని తెలిపారు.జూనియర్ బాయ్స్ వెయిట్ కేటగిరి: 45,48,51,55,59 కలిగి ఉండాలని, జూనియర్ గర్ల్స్ వెయిట్ కేటగిరి 42,44,46,49,52 కలిగి ఉండాలని, వీరికి పుట్టిన తేదీ 01.01.2007 నుండి 31.12.2009 కలిగి ఉండాలన్నారు. పోటీలలో పాల్గొనే వారు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లేదా స్కూల్ స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకొని రావాలని తెలిపారు.

## ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడిగా జిల్లపెల్లి నాగరాజు



**పాల్వంచ, సూర్య(మేజర్న్యూస్)**- పాల్వంచలోని శ్రీనివాస కాలనీలో ఎస్వి ఈవెంట్స్ లో పాల్వంచ మండల ఫోటోగ్రఫీ ఎలక్షన్స్ జరిగాయి. ఈ ఎలక్షన్ లో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా జిల్లపెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా నామ నరేష్, కోశాధికారిగా షేక్ రఫీ లు ఎన్నికైన్నారు. అనంతరం అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతు పాల్వంచ అసోసియేషన్ ఏర్పడిన 16 సంవత్సరాలుగా అధ్యక్షులను ఏకగ్రీవంగానే ఎన్నుకుంటున్నారని, జిల్లా స్థాయి లోనే పాల్వంచ అసోసియేషన్ మొదటి స్థానం లో ఉంది అన్నారు.ఫోటోగ్రాఫర్స్ తో కలిసి ఉంటు వారి సమస్యల పై పోరాడుతు, వృత్తి నైపుణ్యానికి పెంపొదించడానికి ఫోటోగ్రఫీ వర్క్ షాప్స్ నిర్వహిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు మైలవరపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు కీసరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ, కన్వీనర్ పంపన రమేష్, జిల్లా వ్యవస్థాపక సభ్యులు వెంకటపతి రాజు, శోభన్ బాబు, పాల్వంచ మండల సభ్యులు వీరభద్రం, రమేష్,కార్తీక్, శ్రీకృష్ణ సురేష్ సుమంత్ కుమార్ వేణు, రాంబాబు లు పాల్గొన్నారు.

## టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణి





**బూర్గంపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండలపరిధిలోని దేవయ్య గుంపు రేగులగండి వలస ఆదివాసి గ్రామాల్లో టీం సంభవ ఫౌండేషన్ హైద్రాబాద్ వారి సహకారంతో 110 కుటుంబాలకు ఆదివారం రగ్గులను పంపిణి చేసారు. అదేవిధంగా 10 మంది చిన్న పిల్లలకు వార్మ్ బ్యాగ్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పురుషోత్తం, సత్య ప్రసాద్ సద్గురునాథ్, రూప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణంతో నా కల సాకారమైంది..

### రూ 2155 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయం

### విలేకరుల సమావేశంలో రైల్వే సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం.



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**- కొవ్వూరు, భద్రాచలం రైల్వే లైన్ నిర్మాణానికి ఎట్టకేలకు కేంద్రం రూ.2155 కొట్లు నిధులు మంజూరుచేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం హర్షణీయమని రైల్వే సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు అన్నారు. ఆదివారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1984 ఏడాది నుంచి తాను పోరాటం చేస్తున్నానని, రాజమండ్రి వరకు పాదయాత్ర నిర్వహించానని తెలిపారు. పోలీసు కేసులు ఎదుర్కొన్నానని, జైలుకు కూడా వెళ్లానని, ఎట్టకేలకు తన కల సాకార మైందన్నారు. ఈ రైలు నిర్మాణం పూర్తయితే వైజాగ్ నుంచి హైదరాబాద్ కు మధ్య 150కిలోమీటర్ల దూరం తగ్గుతుందని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల గుండా అనేక కొత్త స్టేషన్లు ఏర్పడతాయని. తద్వారా ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యంగా ఉంటుందని వివరించారు. స్థానికులు పంట ఉత్పత్తులను ఎక్కువ ధర లభించే ప్రాంతాలకు తరలించి ఆర్థికంగా లాభాలను పొందవచ్చని పేర్కొన్నారు. మూడేళ్లలో పనులు పూర్తి కావచ్చని, కొత్తగూడెం రైల్వే స్టేషన్ జంక్షన్ గా ఏర్పడుతుందని, తద్వారా పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. 2014 ఏడాదిలోనే అప్పటి ప్రభుత్వం ఎల్లో బుక్లో ఈ అంశాన్ని చేర్చిందని, కాల క్రమేణా కొంత నిర్లక్ష్యం జరిగినా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ పురంధరేశ్వరి, తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఈ రైల్వే లైన్ కు క్లియరెన్స్ లభించిందని త్వరలోనే టెండర్లు ఖరారు కానున్నట్లు తెలిపారు. ఈ పోరాటంలో అఖిలపక్షాలు, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, మీడియా ఎంతగానో సహకరించిందని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జమాతే ఇస్లామి హింద్ నాయకులు అబ్దుల్ ఖాసిక్, పాదయాత్ర కమిటీ సభ్యులు, రిటైర్డు ఎల్బీసీ ఉద్యోగి బయ్యాన ఈశ్వరరావు, గిరిజన నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి నాగభూషణం మృతదేహానికి నివాళులర్పించిన సాబీర్ పాషా



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** - మండలపరిధిలోని పేటచెరువు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, కొత్తగూడెం నియోజకవర్గ మాజీ రైతు సంఘం అధ్యక్షులు వెల్లంకి నాగభూషణం అనారోగ్యంతో వారి స్వగ్రహంలో మృతి చెందారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కా.ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు కా.ముత్యాల విశ్వనాధం, కా.చంద్రగిరి శ్రీనివాసరావు, కా.సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కా. వి.పూర్ణచందర్ రావు తదితరులు మృతదేహంపై పార్టీ జెండాను కప్పి, పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.

## ప్రశాంతంగా గ్రూప్ - 2 పరీక్షలు ప్రారంభం

### భారీగా తగ్గిన హాజరు శాతం





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం నుంచి ప్రారంభమైన గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ దగ్గరుండి పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్లను పరీక్ష రాసే అభ్యర్థులకు కేటాయించారు. కొత్తగూడెంలో 25 సెంటర్లను, పాల్వంచలో 13 సెంటర్లు ఏర్పాటు చేశారు. అయితే మొత్తం 13466 మంది అభ్యర్థులకు గాను 6248 మంది మాత్రమే ఈ పరీక్షలకు హాజరయ్యారు. 7218 మంది అభ్యర్థులు పరీక్షలకు గైర్హాజరు కావడం గమనార్హం. ఆదివారం సెలవు దినమైనప్పటికీ గ్రూప్-2 పరీక్షల దృష్ట్యా జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేసింది. పాల్వంచలోని అనుబోస్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వయంగా తనిఖీ చేశారు. సోమవారం కూడా మరో రెండు పరీక్షలు ఉండడంతో ఆ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమయత్తమవుతున్నారు.

## గ్రూప్-2 పరీక్షలు సజావుగా జరగాలి

### -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం కలెక్టరేట్ సూర్య (మేజర్ న్యూస్)**- టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి మొదలైన గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల, పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు.

## మృతుల కుటుంబాలను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని పలు గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలను అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా అంకంపాలెం గ్రామానికి చెందిన కాక చెన్నారావు కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో చెన్నారావు కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం పట్వారిగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా బంధువు మృతి చెందడంతో మృతురాలి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల చక్రధర్ రావు, ఎలమంచి చంద్రశేఖర రావు, మొగిలి కృష్ణ, రెడ్డి మళ్ల నాగయ్య, సోడియం గంగరాజు, తదితరులున్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కల్లూరు మండల యువ నాయకులు చందూ న్నాయక్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబరు 15 :**
మండల పరిది వాచ్యాన్నాయక్ తండా గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ పార్టీ నాయ కులు భానోత్ చందూన్నాయక్ ఆదివారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ నందు తెలంగాణ రాష్ట్ర ,రెవెన్యూ, గృహ ,నిర్మాణ , సమా చార శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆయనకు పుష్పగుచ్చం అందజేసి గ్రామ సమస్యల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు.మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో కృష్ణ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఉన్నారు

## పంట వండిన ధాన్యం అన్నిరకాలు కొనుగోలు చేయాలి..

**-వైరా ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వినతి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి డిసెంబర్15) మండలం లోని పంట పడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల ధాన్యంను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు విన్నవించారు. కారేపల్లి మండలం రావోజీతండాకు చెందిన లాక్మ అనే రైతు తన వడ్లు ఎంటీయు రకంను కొనుగోలు చేయటం లేదని ధాన్యం తీసుకోని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు తో కలిసి వైరా ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వైరా ఏడీఏ తో మాట్లాడారు.రైతుల అన్ని రకాల వడ్లు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దొడ్డు రకం వడ్లు కొనుగోలుకు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం,జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కేవలం బీపీటీ రకాన్ని మాత్రమే మిల్లర్లు తీసుకు ంటున్నారని ప్రభుత్వం ప్రకటించిన మిగతా సన్న రకాల కొనుగోలుకు మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కారేపల్లి మండలంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభం అవుతాయని ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వచ్చి ఉందన్నారు. ఈసమయంలో రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లు ముందుకు రావటం లేదని చేతులు ఎత్తేస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు కొండెబోయిన ఉమావతి,రేగళ్ల మంగయ్య,అజ్మీర శోభన్నాయక్, ఎం.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆనారోగ్యంతో కాంగ్రెస్ కార్యకర్త చాంద్ మీయా మృతి



**కొణిజర్ల-మేజర్ సూర్య న్యూస్:**
కొణిజర్ల...మండల పరిధిలోని సీంగరాయపాలెం గ్రామానికి చెందిన కరుడుగట్టిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త షేక్ చాంద్ మీయా (45) ఆనారోగ్యంతో శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు.కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చే ప్రతి పార్టీ కార్యక్రమాలో చురుగ్గా పాల్గొనేవాడు.ముక్కుసూటిగా ఉండే నిఖార్సయిన కార్యకర్తని కాంగ్రెస్ పార్టీ కోల్పోవడం తీరనిలోటు అని చెప్పుకోవచ్చు.ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడేవాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు చాంద్ మీయా మ్రుతదేహంపై కాంగ్రెస్ జెండా కప్పి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీపీఎం బీఆర్ఎస్ ఎన్డీ నాయకులు యం వెంకటేశ్వర్లు దొడ్డపనేని క్రిష్ణార్జున్ రావు షేక్ అఫ్జల్ మిద్దె రామారావు ఆనుమోలు శ్రీనివాస్ రావు రావుల వెంకయ్య షేక్ ఖాసీం బాబు మ్రుతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు.

# ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**-ఎల్ వి ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ...**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఎల్.వి.ఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పట్టణ పోలీస్ సి.ఐ టి.కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన అన్ని వయసుల వారికి సుమారుగా 300 మందికి అధునాతన పరికరాలతో రక్త పరీక్ష , మంచి బ్రాండెడ్ కంపెనీ మందులను అందజేస్తూ, ముఖ్యంగా ఈ సీ జీ తో పాటుగా చెవి ముక్కు కు సంబంధించిన సమస్యల తో బాధపడుతున్న వారికి కూడా వైద్యాన్ని అందించినారు . ఈ సందర్భంగా డాక్టర్ వనమ.లక్ష్మణ్ సాయి(ఎం.డి జనరల్ మెడిసిన్) మాట్లాడుతూ కిష్టారం గ్రామం సింగరేణి ప్రభావిత ప్రాంతం కావడంతో ఇక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని కొంతమేరకు ఇక్కడి ప్రజలకు ఉచితంగా తమ సేవలు అందించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరం వచ్చిన ప్రజలు మాట్లాడుతూ గతంలో ప్రతినెల సింగరేణి వారు నామమాత్రపు ఉచిత వైద్య క్యాంపు ను నిర్వహించి రక్త పరీక్ష చెసి ఏదో ఒక రకం మందులను ఇచ్చేవారని ఇప్పుడు మొదటిసారి ఇంతటి ఆధునిక పనికిరాలతో ఈసీజీ రక్త పరీక్ష మెరుగైన మందులు చెవి ముక్కు కు సంబంధించిన వైద్యులతో ఈ విధంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చెవి,ముక్కు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ కే ఉదయ భాస్కర్ ,ఎల్.వి.ఆర్ హాస్పటల్ వ్యవస్థాపకులు వనమా వాసు, వనమా రామ సాయి, హాస్పటల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

**- ఇక తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్**




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఏపీజీవీబీ 2025 జనవరి 1 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో టీజీబీ విలీనం అవుతున్నది.ఈ మార్పు కేవలం తెలంగాణ వరకు మాత్రమే అమలులో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో యధావిధిగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఏపీజీవీబీ పేరు తోనే కొనసాగుతుంది. ఇక మీదట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఏపీజీవీబీ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని శాఖలు, హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు టీజీబీ లో విలీనం అవుతున్నాయి.ఇందుకు సంంధించి భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం 01-01-2025 నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఏపీజీవీబీ యొక్క తెలంగాణ రాష్ట్రం లోని శాఖలు, హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకు టీజీబీ లో విలీనం అవుచున్నవి.ఈ విలీన ప్రక్రియ సులభంగా సాగేందుకు 2024 డిసెంబర్ 28 నుండి 2024 డిసెంబర్ 31 వరకు శాఖా కార్యకలా పాలు,విలీన ప్రక్రియ సులభంగా సాగేందుకు 2024 డిసెంబర్ 28 నుండి 2024 డిసెంబర్ 31 వరకు శాఖా కార్యకలాపాలు, ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు యూపీఐ , ఎటిఎం , మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు ఖాతాదారుల సేవా కేంద్రాలు పని చేయవు. తిరిగి 2025 జనవరి 1 నుండి బ్యాంకింగ్ సేవలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉంటాయి.ఈ విలీనం వల్ల బ్యాంకింగ్ సేవలు మరింత విస్తృతం అవుతాయి. APGVB శాఖలు ఇప్పుడు TGB నెట్వర్క్ భాగమవుతాయి, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించబడ తాయి. ఈ విలీనం ద్వారా ఖాతా దారులకు మెరుగైన సేవలు అందిం చడానికి అవకాశం ఉంటుంది.

## గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారుల నిర్లక్ష్య ధోరణికి ఒక ప్రాణం బలి

**- విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల వద్ద అక్కడ పనిచేసే కార్మికులకు సరియైన రక్షణ కవచాలు లేకపోవడం వలన విద్యుత్ షాక్ తో కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.మండల పరిధిలోని వేంసూర్ ఎర్రగుండపాడు గ్రామాల మధ్య ఎన్టీఆర్ కెనాల్ పై 11 కెవి విద్యుత్ వైర్ల కింద బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. 11 కెవి విద్యుత్ వైర్లు ఉన్నాయని తెలిసినప్పటికీ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టే సదరు కే ఎం వి కంపెనీ సైట్ ఇంజనీర్లు గాని గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు గానీ బ్రిడ్జి పనులు చేసే కార్మికులకు తగిన రక్షణ కవచాలను ఇవ్వకపోవడం వల్లే కార్మికుడు చనిపోయాడని సమీపంలో ఉన్న వేంసూరు కాలనీవాసులు అంటున్నారు.11కేవీ వైర్లు ఉన్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించి పనులు చేయాల్సి ఉండగా అలాంటివేమి లేకుండా నిర్లక్ష్యంగా ఉండటం వల్లే కార్మికుడికి విద్యుత్ షాక్ తగిలి చనిపోవడం జరిగిందని గ్రామస్తులు రహదారిపై ప్రయాణించే వాహనదారులు అనుకుంటున్నారు.బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా భూమ్ కాంక్రీట్ మిషన్ వద్ద విజయనగరం జిల్లా వంగర మండలం మగ్గురు గ్రామానికి చెందిన రెడ్డి. భాస్కర్ రావు (37).పనిచేస్తున్న క్రమంలో కాంక్రిట్ మిషన్ 11కేవీ వైర్లకు తగలడంతో వైరు తెగి బ్రిడ్జి పై పని చేస్తున్న రెడ్డి భాస్కరరావు అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు వెంటనే తోటి కార్మికులు హైవే అధికారులకి తెలియచేసి సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రవేట్ వాహనంలో తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్ అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలపగా మృతుడి మేనమామ అప్పల.నాయుడు వేంసూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పంచనామా నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ మాచరికి మృతదేహాన్ని తరలించినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# అప్పులపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా?





**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్,-రాష్ట్ర అప్పులపై బిఆర్ఎస్ నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఫైర్**
**-గత బిఆర్ఎస్ పాలకులు తినడానికి అప్పులు చేస్తే...,వాటిని తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసింది**
**-పదేళ్ల కాలంలో 7,11,911 కోట్లు అప్పులు చేసిన గత బిఆర్ఎస్ సర్కార్**
**-ఈనెల 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు చెల్లిస్తాం,-సంక్రాంతి పండుగకు రైతు భరోసా డబ్బులు రైతులకు ఇస్తాం**
**-రైతులకు, వ్యవసాయానికి ఏడాదిలో రూ.50,953 కోట్లు ఖర్చు పెట్టిన ప్రజా ప్రభుత్వం**
**-సన్న వడ్ల బోనస్ ద్వారా ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపాయలు అదనంగా రైతులకు లబ్ధి**
**-రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి కొత్తగా నాలుగు విమానాశ్రయాలు ఏర్పాటు, - మీడియా సమావేశంలో వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ఆర్థిక, అప్పుల పరిస్థితిపై ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఫైర్ అయ్యారు. ఆదివారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 10 సంవత్సరాల కాలంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 7,11,911 కోట్ల రూపాయల అప్పులకు సంబంధించి తమ దగ్గర పక్కా లెక్కలు ఉన్నాయని తెలిపారు. నేడు తాము అప్పులు చేసినట్లుగా ఆ పార్టీ ప్రచారం చేయడం సరికాదని అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ తినడానికి అప్పులు చేస్తే.. వారు చేసిన అప్పులకు వడ్డీలు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసిందని క్లారిటీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ.54, 118 కోట్లు అప్పులు చేయగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు మొత్తం 66,782 కోట్ల రూపాయలు బ్యాంకులకు కట్టామన్నారు. అసెంబ్లీ లో ఎవరు ఎన్ని అప్పులు చేశారో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నాటికి రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్న అప్పులు 72,658 కోట్లు రూపాయలు ఉండగా, 2024 నాటికి 3,89,673 కోట్ల రూపాయలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసిందని వివరించారు. కార్పొరేషన్ల పేరిట ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి తీసుకున్న అప్పులు 2014 నాటికి 5,893 కోట్ల రూపాయలు ఉండగా, 2024 నాటికి 95,462 కోట్లు, ప్రభుత్వ గ్యారెంటీ లేకుండా వివిధ కార్పొరేషన్లు నేరుగా చేసిన అప్పులు 2014 నాటికి ఏమీ లేకపోగా, 2024 నాటికి 59,414 కోట్లు రూపాయలు అప్పు గత పాలకులు చేశారన్నారు. ఇవే కాకుండా గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, హాస్పిటల్, ఉద్యోగుల జిపిఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రియంబర్స్మెంట్ తదితర వాటికి అప్పుగా పెట్టినవి 40,154 కోట్ల రూపాయలు ఉన్నాయని, వీటన్నిటిని కలిపితే మొత్తం రూ.7,11,911 కోట్ల అప్పుల భారాన్ని గత బిఆర్ఎస్ పాలకులు ప్రజలపై మోపి తగుదునమ్మ అంటూ కేటీఆర్, హరీష్ రావులు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా రాష్ట్ర అప్పుల గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులకు బ్యాంకులకు 2014 నాటికి సంవత్సరానికి రూ.6400 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించగా, గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల అప్పులు మరియు వడ్డీలు కట్టడానికి 66,782 కోట్ల రూపాయలు చెల్లించే దుస్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకెళ్లి గాయి గాయిగా అరవడం దేనికని నిలదీశారు. టిఆర్ఎస్ నాయకులకు గాలి మాటలు చెప్పడం, లేనిది ఉన్నట్టు ఉన్నది లేనట్టు భ్రమలు కల్పించి ప్రజలను మోసం చేయడం బాగా తెలుసని విమర్శించారు.



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత బిఆర్ఎస్ పాలకులు చేసిన ఆర్థిక విధ్వంసం అప్పుల గురించి శ్వేత పత్రం అసెంబ్లీలో విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు చెప్పామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తున్నదని వివరించారు. భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఏడాదికి రెండు విడతల్లో 12 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని ఈనెల 28న అమలు చేయబోతున్నామన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఏర్పడిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబర్ 28న రాష్ట్రంలోని నిరుపేద కూలీల కుటుంబాలకు మొదటి విడతగా 6 వేల రూపాయలను ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని ప్రకటించారు. అదేవిధంగా రైతు భరోసా చెల్లించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతుబంధు డబ్బులు ఇస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రెండు లక్షల రుణాలు ఉన్న రైతులందరికీ కేవలం 15 రోజుల్లోనే వారి ఖాతాల్లో నేరుగా 21 వేల కోట్ల రూపాయలను జమ చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందన్నారు.

**-రైతుల కోసం ప్రజా ప్రభుత్వం 50,953 కోట్లు ఖర్చు చేసింది**

ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా 50,953 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని వివరించారు. రైతు భరోసా కు 7625 కోట్లు, రైతు రుణమాఫీకి 21 వేల కోట్ల రూపాయలు, రైతు బీమా ప్రీమియం చెల్లింపుకు 1514 కోట్ల రూపాయలు, ఫర్ డ్రాప్ మోర్ క్రాప్ కొరకు 40 కోట్ల రూపాయలు రైతులకు విత్తనాల సరఫరా నిమిత్తం 36 కోట్ల రూపాయలు, వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తున్న సబ్సిడీకి 11,270 కోట్ల రూపాయలు, వ్యవసాయానికి కావలసిన సాగునీరు (ఇరిగేషన్) పనుల కోసం 9,795 కోట్లు, మొత్తం 50, 953 కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిబద్ధత చాటుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని పూర్తిగా విస్మరించగా ప్రజా ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు చెల్లించిందని వెల్లడించారు.బిఆర్ఎస్ కట్టామని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మాణం చేసిన ప్రాజెక్టుల నుంచి పారిన నీళ్లతో పండిన ప్రతి గింజను ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం రోజుల్లో రైతులకు చెల్లిస్తున్నామని చెప్పారు. సన్న ఓట్లకు క్వింటాకు 500 బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. సన్న వడ్లపై క్వింటాకు ఇస్తున్న 500 బోనస్ ద్వారా ప్రతి ఎకరాకు పది నుంచి పదిహేను వేల రూపా యలను అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. 1.20 లక్షల కోట్ల రూపాయలతో గొప్పగా, అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ నాయకులు చెప్పారని, కానీ కాళేశ్వరం తో సంబంధం లేకుండా ఈ ఏడాది వారి ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు.

**రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయాలు**

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల విస్తరణ కోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం రామగుండం ఆదిలాబాద్ వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ఫ్యూచర్ సిటీని నిర్మాణం చేస్తున్నామన్నారు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మోసిని ప్రక్షాళన చేసి పునర్జీవం తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వెల్లడించారు. అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్ రోడ్ రీజినల్ రింగ్ రోడ్ మధ్యన ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్తు తరాలకు అందిస్తామన్నారు.

# మధిరలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**- వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క**




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర మున్సిపలిటి 11 వ వార్డులో కౌన్సిలర్ గద్దల మాధురి- నానిల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై కేక్ ?కట్?సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలతో 11 వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ ముందుగా క్రిష్టియన్ సోదరులకు తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ




ప్రేమ, కరుణ సామరస్య విలువలను కలిగి ఉండాలని కోరారు. ఈ సెమీ క్రిస్టమస్కు క్రిస్టియన్ సోదరుల సఖ్యత పండుగ స్ఫూర్తిని బలోపేతం చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ కుమార్ నెహ్రూ భరత్ విద్యాసంస్థల అధినేత శీలంవెంకట్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కరివేద సుధాకర్ అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాలా... చల్లో గుంటూరు





**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 15 ఖమ్మం నగరం అక్రమ ఎస్సి వర్గీకరణ తీర్పుకు వ్యతి రేకంగా గుంటూరు లో నేడు జరిగే మాలల సింహ గర్జన సభకు ఖమ్మం నుండి తెలంగాణా ఎస్సీ వర్గీకరణ వెతిరేక పోరాట సమితి రాష్ట్ర వైస్ చైర్మన్ పల్లా రాజశేఖర్, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల (టీం) ఉమ్మడి జిల్లా బాధ్యులు జంగం లక్ష్మణ్ రావు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఊళ్ళోజు జగన్ మోహన్, మాల మహానాడు జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్, దోమల అశోక్, గండమళ్ళ అంజిబాబు, కరాటే వేణు, జమ్మి వీరబాబు తదితరులతో పాటు కల్లూరు సత్తుపల్లి, తల్లాడ, పెనుబల్లి తిరుమలాయపాలెం, చింతకాని,ఖమ్మం, మధిర తదితర మండలాల జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి వెల్లారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని ఆర్యవైశ్యులు ఆది వారం అమరజీవి పొ ట్టి శ్రీరాములు వర్ధంతి నీ ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువాడి గొప్పతనాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, తెలుగు వాళ్ళందరిని ఒకే తాటిపైకి తెచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్యుల నాయకులు వనమా గాంధీ, వనమా శ్రీనివాసరావు, గొళ్ళ పుల్లారావు, దారా ప్రదీప్, కొత్త గుండ్ల సీతారాములు పాల్గొన్నారు.

## కోదండ రాముడి ఆలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)– మండల పరిధిలోని సీతారా మపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన కోదండ రాముడి ఆలయానికి అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆది నారాయణ ఆదివారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జారె ఆది నారాయణ ను గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వెల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, ట్రాన్స్కో ఏ ఈ జల్లిపల్లి మహేష్, అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు, రాజకీయ సీనియర్ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్, సత్యనారాయణ, జల్లిపల్లి పుల్లయ్య, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవంగా చండీ హెూమం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆది వారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హెూమాన్ని వైభవంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ, సాయి శర్మ స్వామివారికి గణపతి పూజ, పంచామృత అభిషేకాలు, చేసిన అనంతరం అమ్మవారికి యజ్ఞశాలలో మూల మంత్రాల పారాయణం చేస్తూ వివిధ రకాల హెూమ ద్రవ్యాలు ఆవు నెయ్యి సమిధులను హెూమగుండంలో సమర్పించారు. ఈ చండీ హెూమంలో పాల్వంచ, సత్తుపల్లి, కల్లూరు, మండలాలకు చెందిన భక్తులు పాల్గొని సమిధులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ, ప్రతినెల మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం, పౌర్ణమి రోజు చండీ హెూమం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమములో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయ సిబ్బంది 9959108107 ను సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

# ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అడ్హాక్ కమిటీ ఏర్పాటు

### –ఎస్సీ వర్గీకరణ ఆపటం ఎవరి తరం కాదు

### –ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహా జననేత మందకృష్ణ మాదిక ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి అనుబంధ సంఘాల మండలం అడ్డక్ కమిటీల ను ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జి వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన అడ్డక్ కమిటీ నీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ. ఎం ఎస్ పి జిల్లా నాయకుడు తురుగంటి అంజయ్య మాదిగ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ లు హాజరై సందర్భంగా మాట్లాడుతూ...వ ందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా భారత సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చట్టాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు.

సాధించుకున్న వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన 58 కులాలకు తీవ్ర నష్టం జరుగుతుంని తెలిపారు.రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మహా జననేత మందకృష్ణ మాదిగ నాయ ుకత్వంలో వర్గీకరణ అమలు దిశగా మరో పోరాటానికి సిద్ధం కావలసిన సందర్భం అనివార్యంగా ఏర్పడుతుందని తెలిపారు.కాబట్టి జాతిని ఐక్యం చేయడం కోసం క్షేత్రస్థాయిలో నిర్మాణం పటిష్టంగా తయారు చేయడంలో భాగంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి తిరుమలాయపాలెం మండల హడాక్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.మండల నూతన అడక్ కమిటీ కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ,కో కన్వీనర్ ఊడుగు మధు మాదిగ,కో కన్వీనర్ ఆరేపుల ,లెనిన్ .మాదిగ,కో కన్వీనర్స్ అయితేగాని వెంకన్న మాదిగ,ఏంఎస్పీ మండల అడల్ కమిటీ కన్వీనర్ పగిడపల్లి బాబు మాదిగ,కో కన్వీనర్ గొర్రెపాటి దర్గయ్య మాదిగ,కోకన్వీనర్ కిన్నెర రమేష్ మాదిగ,కో కన్వీనర్ కత్తుల సురేష్ మాదిగ కో కన్వీనర్ వసపొంగు మల్ల య్య మాదిగ, కోకన్వీనర్ టేకుమట్ల బాబు మాదిగ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చింతిరాల నాగభూషణం మాదిగ, గుగ్గిళ్ళ అంబేద్కర్ మాదిగ, గంట కృష్ణ మాదిగ,గుగ్గిళ్ళ అశోక్ మాది గ,కండకంటి కలింగ మాదిగ,చింతిరాల నవీన్ మాదిగ,నందిపాటి మల్లికార్జున్ మాదిగ, ఉబ్బపల్లి సుజాత మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి తిరుమలాయపాలెం మండల నూతన కమిటీలు ఎన్నిక





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

ఏమ్మార్పిస్, ఎం ఎస్ పి నూతన కమిటీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల మండలం నూతనకమిటీ ఆదివారం ఎంపిక చేశారు. ఏంఆర్పీఎస్ ,మండల ఇంచార్జి వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి వేపూరి వెంకటేశ్వరరావు మాదిగ. ఎం ఎస్ పి జిల్లా నాయకుడు తురుగంటి అంజయ్య మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ లు, హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా భారత సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చట్టాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు.సాధించుకున్న వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వలన మాదిగ జాతికి తీవ్ర నష్టం జరుగుతుంని తెలిపారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై వర్గీకరణ అమలు దిశగా మరో పోరాటానికి సిద్ధం కావలసిన సందర్భం అనివార్యంగా ఏర్పడుత ుందని తెలిపారు.కాబట్టి జాతిని ఐక్యం చేయడం కోసం క్షేత్రస్థాయిలో నిర్మాణం పటిష్టంగా తయారు చేయడంలో భాగంగా ఎమ్మార్పీఎస్, తిరుమలాయపాలెం మండలం కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. మం డల నూతన అడల్ కమిటీ కన్వీనర్ గోవింద సురేష్ మాదిగ, కో కన్వీనర్ ఊడుగు మధు మాదిగ, కో కన్వీనర్ ఆరేపుల లెనిన్ మాదిగ కోకన్వీనర్ అయితే గాని వెంకన్న మాదిగ. ఏంఎస్పీ మండల అడల్ కమిటీ కన్వీనర్ పగిడపల్లి బాబు మాదిగ కో కన్వీనర్ గొర్రెపాటి దర్గయ్య మాదిగ , కోకన్వీనర్ కిన్నెర రమేష్ మాదిగ, కో కన్వీనర్ కత్తుల సురేష్ మాదిగ కో కన్వీనర్ వసపొంగు మల్లయ్య మాదిగ కోకన్వీనర్ టేకుమట్ల బాబు మాదిగ ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో చింతిరాల నాగభూషణం గుగ్గిళ్ళ అంబేద్కర్ మాది గ మాదిగ గంట కృష్ణ మాదిగ గుగ్గిళ్ళ అశోక్ మాదిగ కండకంటి కలింగ మాదిగ చింతిరాల నవీన్ మాదిగ నందిపాటి మల్లికార్జున్ మాదిగ ఉబ్బపల్లి సుజాత మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేయాలి- రైతు సంఘం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 15)పార్మసిటీ కోసం లగచర్లలో భూ సేకరణను అడ్డుకున్న రైతులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబర, వజ్జా రామారావులు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన రైతులపై నిర్భాంధాలు ఆగటం లేదన్నారు. అభివృద్ధి పనులకు భూముల సేకరణ అవసరమైతే రైతులను ఒప్పించి సేకరించాలని తప్ప రైతులను బెదిరించి, నిర్భంధించి భూములను తీసుకోవటం ప్రభుత్వ ప్రతిష్టకు నష్టదాయమన్నారు.లగచర్ల ఘటనలో రైతులను సంఘ వ్యతిరేక శక్తుల మాదిరిగా బేడీలతో ఆసుపత్రికి, జైలుకు తరలించటం ఆక్షేపనీయమన్నారు. దీనికి కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై పెట్టిన కేసులనుఎత్తివేసి ప్రభుత్వం రైతు పక్షం ఉన్నామని నిరూపించుకోవాలన్నారు. రైతుల ధాన్యం కొనుగోలులో సమస్యలు వస్తున్నాయని వాటిపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లభినేని మురళి, షేక్ సైదులు,పాసిన్ని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

అమరజీవి పొట్టి శ్రీరాములువర్ధంతినిఆదివారం వైరా మండల మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభఆధ్వర్యంలో ఘనంగా వైరాలో నిర్వహించారు.. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు మరియు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహా పురుషుడని ఆంధ్రులకు భాషా పరియోక్త రాష్ట్రాలు ఏర్పాటుకు కారణభూతుడయ్యాడని మహాత్మా గాంధీ బోధించిన సత్యము అహింస హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహానుభావుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. నూకల ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు భారతదేశంలో అంటరానితనం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పోరాడినమహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు.. అంతేకాక దళితులకు దేవాలయ ప్రవేశం కోసం అందరితో సంప్రదిస్తూ దళితుల ఉద్ధరణకై పాటు పడ్డారని అదే విధంగా సబర్మతి ఆశ్రమంలో అజ్ఞాతంలో ఉన్నటువంటి స్వాతంత్ర సమరయోధులకు సేవ చేయటం తో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించిన ఇలాంటి మహనీయులను ఒక వర్గానికి, ఒక కులానికి పరిమితం చేయటం అనేది దురదృష్టకరం అని అన్నారు అనంతరం మండలకమిటీసభ్యులు మాట్లాడుతూమనమందరం ఆ మహానీయుడయొక్క గొప్పతనం తెలుసుకోవాలని పోరాటపటమిని అలవర్చుకోవాలని అన్నారు వారి ప్రాణార్పణ ద్వారా భారత దేశంలో భాషా ప్రయోక్త రాష్ట్రాలు ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వైరా మండల మహిళ అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత,రాయల రోజా, మిట్టపల్లి పద్మజ, వైరా పట్టణ అధ్యక్షురాలు అనుమోలు కుమారి, మిట్టపల్లి మంజుల, కొణతం గీత, వజినే పల్లి చక్రవర్తి నూకల ప్రసాదరావు, గ్రంధి లక్ష్మీ నరసయ్య మిట్టపల్లి భాస్కరరావు, పెనుగొండ రామారావు, కొత్తూరి రమణ, మిట్టపల్లి శివ నాగభూషణం మిట్టపల్లి జగన్, కొణతం శ్రీను,, రాయపూడి వెంకటేష్,వనమా వెంకటేష్అ నుమోలు భాస్కరరావు, గజ్జల మాణిక్యమ్మ,కొదుమూరి భాగ్యలక్ష్మి రాయల అన్నపూర్ణ నూకల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి కృష్ణవేణి మిట్టపల్లి అరుణ మిట్టపల్లి సుధారాణి మిట్టపల్లి సరిత వజి నేపల్లి సునీత రంగా వాసవి, అనుమోలురజితతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు 72వ, వర్ధంతి వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పట్టణం లో ఆర్యవైశ్య మండపం వద్ద పొట్టి శ్రీరాములు 72 వ, వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్ర రావు పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అందులో భాగంగా మండపం అధ్యక్షులు సంక రాంబాబు మండల అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు చలువాది నగేష్ , పట్టణ ప్రముఖులు చారుగుండ్ల అచ్యుత సీతారామారావు , రాయల నాగేశ్వరరావు , గుర్రం వెంకటేశ్వరరావు పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పట్టణ ప్రముఖులు పసుమర్తి హనుమంతరావు , పసుమర్తి రాఘవరావు , మానాల వీరభద్ర , రాయల మురళీ ,రాయల సత్యనారాయణ , తుమ్మల పూడీ పెద్ద పుల్లారావు , సిద్ధంశెట్టి మధు, దార పెద్ద శీను , దార చిన్న శీను, కంచర్ల పుల్లారావు , చారుగుండ్ల మురళీ ,సంకా కోటేశ్వరరావు ధారా నాగేశ్వరరావు , మిట్టపల్లి పరమేశ్వరరావు ప్రముఖులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలతో నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్ర రావు మాట్లాడుతూ, మన ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఒక తాటిపై నడవాలని అలా జరిగినప్పుడే మనము ఏదైనా సాధించగలమని చెప్పడం జరిగినది.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చూపాలి

**-గ్రామాలలో బీజేపీ తిరుగులేని శక్తి గా నిలవాలి, -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చూపాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బూత్ ఎన్నికల పరిశీలకులు తక్కెళ్లపల్లి నరేందర్ రావు సూచించారు. మండల కేంద్రంలో భువనాసి దుర్గారావు అధ్యక్షతన సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థల నాటికి ప్రతీ గ్రామంలో బీజేపీ జెండా ను బలోపేతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి తిరుగులేని శక్తిగా పార్టీ ని నిలిపే బాధ్యత కార్యకర్తల పై ఉందని అన్నారు. ప్రతీ బూత్ కమిటీ అధ్యక్షులు బాధ్యతగా తీసుకుని గెలిపించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల -గురించి ప్రజలల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన బూత్ అదశులు పారీని విసరించే పని మీద దృష్టి సారించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన బూతు కమిటీలు పార్టీని విస్తరింపజేసే పని మీద దృష్టి సారించాలని అన్నారు. ప్రతి బూత్ కమిటీ అధ్యక్షులు బాధ్యతగా తీసుకొని గెలిపించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన బూతు అధ్యక్షులు పార్టీని విస్తరించే పని మీద దృష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,సయ్యద్ మోహినిద్దీన్,బాజా రామకృష్ణ,పిట్టల సూరిబాబు,గెల్లా నాగసాయి,ఎలిగేటి వెంకటేష్,కూరపాటి రామాచారి,పులిమి వెంకటరెడ్డి,గోపి, నరసింహారావు పాల్గొన్నారు.

## సింగరేణిలో చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 15) మండలంలోని వెంకటసాయి నగర్‌లో జరిగిన ఓణి కట్టు వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఆయన తనయుడు మాలోత్ విఘ్నేష్‌నాయక్ లు ఆదివారం హాజరైనారు. రాము-శారధ దంపతుల కుమార్తె సాయి ఆరాధ్య ఓణిల వేడుకలో పాల్గన్న ఎమ్మెల్యే చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్,న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, కాంగ్రెస్ నాయకులు ఎండీ.యాకూబ్అలీ,కిలారి అప్పారావు, ఎండీ.హనీఫ్,మేదరి రాజా,ఎండీ.హనీఫ్, వాంకుడోత్ గాంధీ,కిలారి అప్పారావు, షఫీ, జర్పుల ప్రసాద్, జానీ, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో దత్త జయంతి



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా సాయిబాబా మందిరంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు భక్తులు దత్త జయంతి వేడుకలు నిర్వహించి సాయిబాబాను దర్శించుకుని పూజ లు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు అనంతరం భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు మాట్లాడుతూ దత్త జయంతి అనేది విష్ణు అవతారమైన దత్తాత్రేయుని గౌరవార్థం జరుపుకునే హిందూ పండగని దత్తాత్రేయ భగవానుడు బ్రహ్మ విష్ణు మరియు శివుని సమ్మేళన అవతారంగా నమ్ముతారని వివరించారు భక్తుల విశ్వాసం మరియు సమయం యొక్క అడ్డంకులను అధిగమిస్తూ జ్ఞానం మరియు స్వీయ సాక్షాత్కారానికి ప్రతి కని అనుచరులు నమ్ముతారు దత్త జయంతి పౌర్ణమి రోజున వస్తుందని దీనిని పూర్ణిమ అని కూడా అంటారని తెలిపారు అనంతరం మహిళా భక్తులచే దత్తాత్రేయునికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆశీర్వాదాలు అందుకున్న

**-రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెర్రిపోతుల అంజని**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జెర్రీపోతుల అంజని మధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాగప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అంజని ని అభినందించారు. యువజన కాంగ్రెస్ లో యువతను నడిపించాలని, కాంగ్రెస్ ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు,రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమైన ఇండ్ల స్థలాల పోరాటం

**-ప్రభుత్వమే కళ్లు తెరవాలి**

**-ప్రాణం పోయినా మడమ తిప్పని విప్లవకారులు**

**- గ్రామీణ పేదల సంఘం ఆరవ వార్షికోత్సవ సభలో వక్తలు**



**ఖమ్మం, సూర్య )మేజర్ న్యూస్):-**

ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్ల (వినోభా (నవోదయ) కాలనీ) గ్రామంలో "గ్రామీణ పేదల సంఘం " నగర శాఖ ఆధ్వర్యంలో కాలనీ 6వ వార్షికోత్సవ "బహిరంగ సభ" ఏర్పాటు చేశారు. కాలనీ సెంటర్ లోని యు.సి.సి.ఆర్ ఐ (ఎం.ఎల్) పార్టీ జెండాను సీనియర్ నాయకులు కామ్రేడ్ పడిగ యర్రయ్య చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. నవోదయ కళాకారులచే విప్లవ గేయాలు ఆలపించి ర్యాలీగా బయలుదేరి నినాదాలు చేస్తూ సభా స్థలంకు చేరుకొని అనంతరం కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ బాధ్యులు కామ్రేడ్ కల్తి ఎర్రబాబు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థరాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జతిన్ కుమార్ ,ఉపన్యాసకులుగా ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.విజయేందరావు గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ ఎర్రయ్యపార్టీ రాష్ట్ర నాయకులు పొలెబోయిన ముత్తయ్యప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ"రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య ,ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణాచారి, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తి రామచంద్రయ్య ,గ్రామీణ పేదల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ షేక్ సొంద్ మియ పాల్గొన్నారు అనంతరం వక్తలు మాట్లాడుతూ, 2014 ఏప్రిల్ లో భూదాన యజ్ఞ బోర్డు వారి ప్రొసీడింగ్స్ ద్వారా ఇళ్ల స్థలాలు లేనివారికి కేటాయించడం జరిగింది.వాటి ఆధారంగా 2018 డిసెంబర్ 15 నుంచి ఆక్కడే నివాసం ఉంటూ మంచి నీళ్ళు,కరెంట్ మొదలగు



సౌకర్యాలు కల్పించాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన పరిష్కారం కాలేదన్నారు.అలాగే జీవో నెంబర్ 58,59 ద్వారా అక్రమార్కులకు వక్ర మార్గంలో ఒక వైపు రెగ్యూలరైజ్ చేస్తూనే,ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు అర్హత కల్గిన వినోబా నవోదయ కాలనీ ప్రజలు దరఖాస్తు చేసుకున్న వాటిని కనీసం పరిశీలన జరగలేదని అన్నారు.ఈ స్థలాలలో నివాసం ఉంటున్న పేదలకు సర్వేలు నిర్వహించి అధికారిక గుర్తింపులు జరలేదనీ,ఏడేళ్లుగా1895 కుటుంబాల పేద ప్రజల నివాస స్థలాలు నిర్ధారించిన ప్రభుత్వం చోద్యం చూస్తుంది కానీ కాలనీ వాసులు పోరాటాల ద్వారానే సాధ్యమని,ఇక్కడ నివసిస్తున్న ప్రజలందరూ చుట్టుపక్కల గ్రామాల నుంచి వలస వచ్చి పట్టణంలో కూలీలుగా జీవనం సాగిస్తున్నార న్నారు.స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అవుతున్న కూత వేటు దూరంలో ఉన్న వినోబా నవోదయ కాలనీ పేదల బ్రతుకులు మారలేదని ఇది మన బంగారు తెలంగాణ దుస్థితి అని వారు అన్నారు.ఈ కార్యక్రమం 6వ వార్షికోత్సవ సభలో నవోదయ కాలనీ వాసులు,ఖమ్మం నగర ఇళ్ల స్థలాలు లేని పేదలు నగర పరిసర ప్రాంతాల్లో తమ సొంత ఖర్చులతో అనేక మంది పేదలు తరలి వచ్చి విజయవంతం చేశారు.

# స్వయం ఉపాధి రంగమైన ఆటో మోటార్ రంగాన్ని కాపాడుకుందాం

**-మోటార్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న పిలుపు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో ఆటో మోటార్ కార్మికుల పరిస్థితి దీనిదినగండం నూరేళ్ల ఆయుషుగా ఉన్నదని తెలంగాణ పోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసి ఐ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న అన్నారు.ఆదివారం ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభ కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిందిదీనికి ముఖ్య అతిథిగా హాజరైన పాయం వెంకన్న మాట్లాడుతూ, రెక్కాడితే గాని డొక్కాడని ఆటో కార్మికులు అడ్డాలపై కూర్చొని దీనస్థితిలో ఆలోచిస్తున్నారని రాత్రి నేను ఇంటికి వెళ్తామా? కుటుంబాన్ని చూస్తామా ఇంట్లో అవసరాలకు బండి కిరాయి డబ్బులు సంపాదిస్తానా అనే దీనస్థితిలో ఆటో మోటార్ కార్మికులు ఉన్నారని వారు తెలిపారు. తెలంగాణలో మహాలక్ష్మి పథకం శ్రీకారం చుట్టి మహిళలకు ఒక వరమైంది కానీ ఆటో క్యాబ్ డ్రైవర్లకు మాత్రమే శాపంగా మారిందని వారు ఆరోపించారు. మోటార్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలలో భాగంగా 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పిన మాటను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒకవైపు పెట్రోల్ డీజిల్ రేట్లు పెరిగి ఆటో రంగం కార్మికులు పరిస్థితి దుర్భరంగా ఉందని ఆటో కార్మికులు గాని మోటార్ కార్మికులకు గాని పెరిగిన ధరలు కనుగునంగా చార్జీలు పెంచుతామంటే ఆటోలు ఎక్కే పరిస్థితి లేదని దీనివల్ల దానిపై ఆధారపడ్డ లక్షలాదిమంది కార్మికుల కుటుంబాలు పూట గడవక రోడ్ల పాలవుతున్నారని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రోడ్ సేఫ్టీ బిల్లును వెంటనే రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు రాష్ట్రంలో సుమారు 6.5 లక్షల ఆటోలు ఉన్నాయని అన్నారు. ఆర్టీసీ తర్వాత అతిపెద్ద రెండు రంగం మోటార్ రంగమని , పర్యావరణ పరిరక్షణ పేరుతో డీజిల్ పెట్రోల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాల వాడకాన్ని పెంచే విధానాన్ని ప్రభుత్వ అవలం బిస్తుందని అయితే అడ్డగోలుగా ఆటోలో తొలగించడం కాదు అని ,పాత ఆటోల స్థానంలో ఎలక్ట్రికల్ వాహనాలను ప్రభుత్వమే సబ్సిడీతో అందించాలని, ఆటో రేటు పెంచి ఫైనాన్సర్ల డీలర్ల జేబులు నింపే విధానం చర్యలను కార్మిక వర్గం తిప్పి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ, దేశంలో ప్రభుత్వ ప్రైవేట్ రంగంలో రవాణా రంగం విస్తరిస్తుందని ప్రజల జీవన మనుగడికి రవాణరంగం కీలకమైందని ప్రభుత్వ రంగంలో ఉన్న బస్సు లారీ తదితర వాహన డ్రైవర్లకు చట్టపరమైన హక్కులు కనీస వేతనాలు, ఈఎస్ఐ పిఎఫ్, తదితర చట్టపరమైన హక్కులు కల్పించాలని వారు కోరారు, రాబోయే కాలంలో మోటారు రంగం కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం టి యు సి ఐ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో మోటారంగం కార్మికుల పాల్గొని ఖమ్మంలో ఆటో కార్మికులకు అడ్డాలను ఏర్పాటు చేయాలని ఆటో ఫైనాన్స్ ల దోపిడి నుండి కాపాడాలని కోరారు.ఈ సభలో తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె లాల్ మియా, రాష్ట్ర నాయకులు ఎడ్లపల్లి ఉపేందర్, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎలదండి బాబు, టి యు సి ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు కే శ్రీనివాస్ ములకలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు ప్రసంగించారు.

**-నూతన కమిటీ ఎన్నిక జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు**

జిల్లా అధ్యక్షులుగా కంకణాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులుగా బండారి భద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్కే లాలుమియా, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎడ్లపల్లి ఉపేందర్ కోశాధికారిగా ములకలపల్లి లక్ష్మీనారాయణ తోపాటు మరో 12 మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# చట్టసభల్లో ఖమ్మంజిల్లా మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

**-టిపిసిసి మాజీ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్**

**- హైదరాబాద్ లో జరిగిన "మాదిగ గ్లోబల్ సమ్మిట్ మీటింగ్" లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి**



**ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్) :**

అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుండి దశాబ్దాల కాలంగా చట్టసభల్లో అవకాశాలు కల్పించడం లేదని, కనీసం ఎమ్మెల్సీ స్థానంలో నైనా ఖమ్మం జిల్లా మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ కార్యదర్శి, రాష్ట్ర నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ అన్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన "మాదిగ గ్లోబల్ సమ్మిట్ మీటింగ్" లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమచంద్రశేఖర్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సి శాసనసభ స్థానాల్లో మాల సామాజిక వర్గానికి కేటాయించారని, మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వలేదని అన్నారు. జిల్లాలో ఎస్సీ జనాభాలో 14 శాతం మాదిగలే ఉన్నారని, అతిపెద్ద కులంగా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించేందుకు ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులతో పాటు భద్రాచలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవిని మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు సూచించారు.మండలంలోని కొత్త కొత్తూరు లోని ఎస్ఎఫ్ఎస్ లో వార్షికోత్సవం జరిగింది.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ ఒక్కరూ చదువుతోనే జీవనం ఉంటుందని అన్నారు.విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం ను సాధిం చేందుకు ముందుకు సాగాలని అన్నారు. చదువు తోనే ఆర్థికాభివృద్ధి ఉంటు ందని అన్నారు. విద్యార్థులు కష్టపడి కాకు ండా...ఇష్టపడి చదవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకునా ్నయి.వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో బ్రదర్... జెవీయర్ అలెజెండర్. మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు,ప్రిన్సిపాల్ జోసెఫ్ మిక్కిలి, చినబాబు,కొత్త కొత్తూరు మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ,పేరంట్స్ కమిటి ప్రతినిధులు పొలంపల్లి నాగేశ్వరావు, మలేల ఉపేందర్,కాశీం పాల్గొన్నారు.

# క్రైస్తవ ఆలయాలకు రూ.10 వేలు విరాళం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





క్రిష్టమస్ పండుగ సందర్భంగా రెండు క్రైస్తవ దేవాలయాలకు రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామంలోని సి ఎస్ ఐ చర్చి కి రూ. 5వేలు, యెహోవా యిరి కల్వరి చర్చి కి రూ. 5 వేలు అడుసుమల్లి ధనలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు అజయ్ కుమార్, విజయ్ కుమారులు క్రిస్టమస్ కానుకగా సమర్పించిన నగదుని చర్చి పాస్టర్ లు దేవరాజు, యోహాను లకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వియ్యం బంజర్ కాంగ్రెస్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగ నిరంజన్ గౌడ్, బుక్య పుల్లయ్య, రాజబాబు, గోదా చెన్నారావు, హరి, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భవ

## - వస్త్ర అలంకరణ వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు సండ్ర

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబరు 15 :**



మండల పరిది లింగాల గ్రామానికి చెందిన కందుల బాలస్వామి (లేటు) అలియమ్మ మనవరాలు చిరంజీవి సాత్విక (కందుల శేషగిరిరావు స్రవంతి దంపతుల కుమార్తె కుమారుడు మనుమడు చిరంజీవి రోహణ్ చిరంజీవి హర్షల నూతన వస్త్ర అలంకరణ వేడుకల్లో ఆదివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వాదించారు. వీరితోపాటు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, దేవరపల్లి నాగప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ, మద్దినేని సత్యనారాయణ, కట్టా నరసింహారావు, చెరుకూరి మోహన్ రావు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సీఎం కప్ జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు- కేపిఆర్ క్రీడా దుస్తులు వితరణ

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**





నేడు ప్రారంభం కానున్న జిల్లా సీఎం ట్రోఫీకి ఎర్రుపాలెం మండలానికి చెందిన కేపిఆర్ అధినేత య ర్రమల పూర్ణచంద్రారెడ్డి 65 మంది కబడ్డీ,ఖో.ఖో,వాలీబాల్ క్రీడాకారులకు ఆదివారం ఒక జత క్రీడా దుస్తులు వితరణగా అందించారు. రూ 50 వేలు విలువ గల క్రీడా దుస్తులు కొనుగోలు చేసి పురుషులు స్త్రీలకు అందజేశారు. అలాగే మండల స్థాయి టోర్నమెంట్ లో భోజనాలు, బహుమతులు క్రీడాకారులకు అందజేశారు.మొత్తానికి లక్ష రూపాయలు పైన సీఎం ట్రోఫీ లో భాగ ంగా ఎర్రుపాలెం మండలానికి క్రీడ దాతగా వ్యవహరించిన పూర్ణచంద్రారెడ్డి ని పలువులు నాయకులు,క్రీడాకారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు , శీలం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు. వెంకట కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు. షేక్ ఇస్మాయిల్, ఎర్రుపాలెం సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, నాయకులు రాజీవ్ గాంధీ, షేక్ జానీపాషా,వ్యాయామ ఉపాధ్యాయులు మారాబత్తుల జమలయ్య, గూడూరు. సత్యనారాయణ రెడ్డి, నరాల.సాంబశివారెడ్డి, తల్లపురెడ్డి.గోపిరెడ్డి,జహీరా, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ

## - వీడని అభిమానం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబరు 15 :**



మండల పరిది లింగాల గ్రామానికి చెందిన బీరవల్లి అర్జున్ ఇటీవల కాళు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటికి తీసుకొచ్చిన విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య లింగాల గ్రామంలో తన నివాసానికి వెళ్లి అర్జున్ ఆరోగ్య పరిస్థితుల పై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా అయినా అర్జున్ కి మనో ధైర్యాన్ని నింపారు . సండ్ర వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్, దేవరపల్లి నాగప్రసాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ, బీరవల్లి పురుషోత్తం , కట్టా నరసింహారావు ,రామలక్ష్మయ్య చెరుకూరి మోహన్రావు, మట్టూరి సుబ్బారావు, మేకల రంగా ,అల్లు ఆశీర్వాదం ,అల్లు సుదర్శన్, బీరవల్లి సుదర్శన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తోళ్ల త్రిలోకిని వివాహ వేడుక మహోత్సవ వేడుకలో పాల్గొన్న

# ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు తోళ్ళ వెంకన్న మాదిగ తోళ్ల నాగల సుపుత్రిక తోళ్ల త్రిలోకిని వివాహ మహోత్సవ వేడుకలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ పాల్గొని వధువు తోళ్ల త్రిలోకినినకి అక్షింతలు వేసి ఆశీర్వదించినారు ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ తోల్ల వెంకన్న మాదిగ కుటుంబం మొదటి నుండి నేటి వరకు అన్ని విధాలుగా సహకరిస్తూ వస్తున్న కుటుంబమని స్పష్టం చేసినారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎన్నో పోరాటాల ఘట్టాలలో తోళ్ళ వెంకన్న మాదిగ కుటుంబం ఉద్యమ కార్యకర్తలకు ఉద్యమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి ఉద్యమం ముందుకు కొనసాగటానికి ఎంతో తోడ్పాటును అందించిన కుటుంబంగా నేటికీ నిలిచిందని స్పష్టం చేసినారు ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల ఉద్యమ పోరాట ఘట్టాలలో నిరంతరం ఉద్యమ లక్ష్యసాధనలో ఉద్యమ అధినేత మందకృష్ణ మాది గారి ఆదేశాలను నేటికీ క్రమం తప్పకుండా ఆ కార్యరూపాలను విజయవంతం చేయడంలో వెంకన్న మాదిగ కుటుంబం ఉద్యమ లక్ష్యసాధన కోసం నిర్దిష్టంగా నిలబడిందని తెలియజేసినారు ఈ వివాహ మహోత్సవ వేడుకలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడి కత్తుల ఈదయ్య మాదిగ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తోరుగంటి అంజయ్య మాదిగ నేలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గాజుల నరసింహారావు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పొట్ట పెంజర బాలస్వామి మాదిగ కనకం జనార్ధన మాదిగ తోళ్ళ సురేష్ మాదిగ కొలకపొంగు వెంకట్రావు మాదిగ పులిపాటి ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ కూసుమం మండల మాజీ సీనియర్ నాయకులు కనకం అక్కులయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు వినయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ చెన్నారం గ్రామ అధ్యక్షులు వీరస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొండమీది వెంకన్న ఈ వివాహ మహోత్సవంలో పాల్గొని వధువు తోళ్ల త్రిలోకి నీకి అక్షింతలు వేసి ఆశీర్వదించినారు.

# ఖమ్మం కరుణగిరి చర్చి లో లెయిటి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిషపు సగిలి ప్రకాష్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం కరుణగిరిలో లెయిటి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించినారు. అందుకు ముందుగా ప్రత్యేక పవిత్ర ప్రార్థన పూజ నిర్వహించినారు. అనంతరము జరిగిన సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం మే త్రాసన బిషప్ శ్రీ శ్రీ శ్రీ సగిలి ప్రకాష్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి ఘనంగా సన్మానము అందజేసినారు. క్రిస్మస్ కేకు విచ్చేసిన వారందరికీ పంచడం జరిగింది . ఈ సందర్భంగా బిషప్ సందేశం ఇస్తూ ప్రభువు వచ్చి ఉన్నాడు సర్వ మానవాళికి ప్రేమ శాంతి సమాధానము ఇస్తూ ఉన్నాడు దానిని అందరూ పొందుకోవాలి అని, దానికి గుర్తుగా ఈ యొక్క క్రిస్మస్ శుభ ఆశీర్వాదాలు ప్రజలందరూ పొందుకోవాలని, సర్వమానవాళి, శాంతి సహనము, సంతోషాలతో విరాజిల్లాలని ప్రజలు సుఖాలతో అందరం జీవించాలని, సమాజాబి. వృద్ధికి భాగస్వామ్యం కల్పించుకొని సేవాభావ ముతో సర్వమానవాళి అభివృద్ధిలోకి రావాలని ఆకాక్షించినారు . ఈ కార్యక్రమంలో లేటి సంఘ పెద్దలు ముత్తమాల ప్రసాదు , కొమ్ము. ప్రసా దు పాల్గొన్నారు . కరుణగిరి ఫాదర్ మాథ్యూ రాజు , సెక్రెటరీ ఫాదర్ , విజయ్ సహాయక గురువులు అంతోని , సెమినారి గురువులు జయ రాజు , చార్లెస్ , వినయ్ తదితరులు ఈ యొక్క ప్రార్ధనలో పాల్గొన్నారు . వీరితోపాటు సంఘ పెద్దలు సుదర్శన రావు , నాగరాజు , అంతోటి. రామకృష్ణ , బాలయ్య , బాలస్వామి శాస్త్రి , భాస్కర్ , చిరంజీవి , మోహన్ రావు , జనార్ధన్ , సుందరి , సరోజిని , పద్మ తంబిరాజ్ , ప్రభాకర్ వీరబాబు మరియు ఖమ్మం లో గల వివిధ చర్చిలు , రఘునాథపాలెం , బల్లేపల్లి రమణ గుట్ట, దానవాయిగూడెం , కరుణగిరి , గుట్టల బజార్ , గిరి ప్రసాద్ నగర్ , తదితర ప్రాంతాల నుండి ప్రభు బిడ్డలు హాజరైనారు.

# వైరాలోఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ సి ఎం చర్చ్ లొ. సెమీ క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పాల్గొని మాట్లాడుతూ ఎక్కడ. క్రీస్తు జన్మదిన వేడుకలను ప్రతి క్రైస్తవుడు.. ప్రేమ, శాంతి, సహనంతో జరుపుకోవాలని.. ఎదుటి వ్యక్తిలో మంచిని గుర్తించి పండుగను జరుపుకోవాలని అన్నారు.. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ మాదాను రాజు, చర్చి సభ్యులు తప్పెట రవి, జగదీష్, శ్రీకాంత్, జోజి పాల్గొన్నారు.

# ఖమ్మం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లోకు హాజరైన మాజీమంత్రి పువ్వాడ







**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నియోజకవర్గంలో పర్యటించి పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ .ఖమ్మం లక్ష్మి గార్డెన్స్ నందు చింతలచెర్వు శంకరరావు కుమారుడు భార్గవ్ వెడ్స్ స్వాతి వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వదించారు.ఖమ్మం శ్రీరాంనగర్ నందు బిఆర్ఎస్ నాయకుడు అజీజ్ ను కలిసి షాదీ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసారు.ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్ నందు రిటైర్డ్ స్పెషల్ కలెక్టర్ స్వర్ణ వెంకటేశ్వర్రావు గారి కుమార్తె రోహిత వెడ్స్ సునీల్ వివాహానికి హాజరై వదువరులను ఆశీర్వదించారు.పలు కుటుంబాలను పరామర్శించిన పువ్వాడ..ఖమ్మం వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన చెరుకూరి సత్యంబాబు గారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.వారి కుటుంబాన్ని పరావర్శించారు.ఖమ్మం మధురనగర్ నందు బిఆర్ఎస్ నాయకుడు చావా రవి భార్య వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.రఘునాథపాలెం మండలం పంగిడి ఎంపిటిసి బోడ ద్వాలి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.అంత్యక్రియలకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుమారుడు భాస్కర్ కు అందచేశారు.ఈర్లపూడి గ్రామానికి చెందిన గుగులోతు పాండ్య నాయక్ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగ చంద్రారెడ్డి, కార్పొరేటర్లు వలరాజు,జ్యోతిరెడ్డి,బిక్కసాని జస్వంత్, శీలంశెట్టి వీరభద్రం, పోట్ల శ్రీకాంత్,మండల అధ్యక్షుడు వీరునా యక్,మాజీ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ హరిప్రసాద్,మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్,శ్రీనివాసరావు,ప్రచార కార్యదర్శి షకీనా,షేక్ ఉస్మాన్, సాయి,అశోక్,భాస్కర్,జానా, వెంకటేశ్వర్లు, నరసింహారావు, వీరు, మున్నా,చంటి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పువ్వాడ రఘునాథ పాలెంలో పలు కుటుంబాలను పరామర్శ







**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

రఘునాథపాలెం మండలం పంగి డి,ఈర్లపూడి గ్రామాల నందు పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ .రఘునాథపాలెం మండలం పంగిడి ఎంపిటిసి బోడ ద్వాలి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.

అంత్యక్రియలకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుమారుడు భాస్కర్ కు అందచేశారు.ఈర్లపూడి గ్రామానికి చెందిన గుగులోతు పాండ్య నాయక్ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం...

**-NTR హయాంలో రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకుడు Dr. పులిపాటికి సత్కారం..బీబీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**




**ఖమ్మం (సూర్య బ్యూరో):** స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు కృషి చేద్దామని, ఎన్టీఆర్ అభిమానిగా వున్న Dr. పులిపాటి ప్రసాద్ తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి ఆనాడు అందించిన సేవలకు గుర్తుగా పులిపాటికి తెలుగు దేశం పార్టీ తరఫున చిరు సత్కార గౌరవం తద్యమేనని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు సినీ వారసత్వానికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా. నందమూరి తారకరామారావు అపూర్వ సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలకారం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం కార్యక్రమ ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. నాటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విద్యార్థి సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, NTR హయాంలో రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకుడుగా, హైద్రాబాద్ లోని NTR వద్ద గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శిగా విధులు నిర్వహించి, దివంగత ఎన్టీఆర్ గారికి, చంద్రబాబు నాయుడు గారికి, అభిమానిగా మెలిగిన డాక్టర్ పులిపాటి ప్రసాద్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరి ంచారు. ఈకార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరావు, Dr. రామనాథం, మాజీ NTR బాలసాని లక్ష్మీనారాయణ, మానుకొండ రాధా కిషోర్ , ఎన్టీఆర్ అభిమాన సంఘం సైదుబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలో ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వరప్రదాత షిర్డీ సాయి మందిర్ లో దత్త జయంతి వేడుకలు

**-దత్తాత్రేయ విగ్రహానికి పంచామృతలతో అభిషేకం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గాంధీచౌక్ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం మార్గశిర పౌర్ణమి శ్రీ దత్త జయంతి సందర్భముగా 27 కలశములతో పంచమృత అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవచనం, శ్రీరుద్ర సహిత దత్తాత్రేయ హెూమం, పూర్ణాహుతి, తదుపరి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరప్రదాత షిర్డీ సాయి మందిర్ చైర్మన్ డా.వేములపల్లి వెంకటేశ్వరరావు , సామ్రాజ్యలక్ష్మి , అరవపల్లి నిరంజన్ , కురివెళ్ల జగన్మోహనరావు , గన్నవరపు నాగేశ్వరావు , పివిడి ప్రసాద్ , కాకరపర్తి సూర్యనారాయణ , రమాదేవి , చిమకుర్తి వెంకటేశ్వర్లు , వెంకటలక్ష్మి , నూనె శ్రీను , లక్ష్మి , కొల్లిపర స్రవంతి , నికిత పాల్గొన్నారు.



# శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో దత్త జయంతి సందర్భంగా శ్రీ అనఘాష్టమి వ్రతం





**ఖమ్మం (సూర్య బ్యూరో):** కస్బా బజార్ లో శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన నవమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి వేడుకలు ఆదివారం దిగ్విజయంగా జరిగాయి . శ్రీ దత్త క్షేత్రం అయిన గిరినార్ నుండి శ్రీ దత్త పాదుకలు కూడా వచ్చాయి . 53వ సామూహిక శ్రీ అనఘాదేవి సమేత శ్రీ దత్తాత్రేయ స్వామి వారి శ్రీ అనఘాష్టమి వ్రతాలు , శ్రీ లక్ష్మీ గణపతి హెూమం , శ్రీ దత్తాత్రేయ స్వామి వారి హెూమం నిర్వహించారు . స్వామి వారి పాదుకలకు పండ్ల రసాలు మరియు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉరిమెళ్ళ కృష్ణ ప్రసాద్ , వానప్రస్థాశ్రమ చైర్మన్ శ్రీ మాదిరాజు అశోక్ , రంగనాయకి దంపతులు , దేవీ ఉపాసకులు నారుమంచి వేంకట అనంత కృష్ణ శర్మ , జోష్యుల శ్రీనివాస్ , దత్త భక్తులు సుబ్రహ్మణ్యం , పరిశ కృష్ణ ప్రసాద్ , పాల్వాయి మధు , జయంతి సుగుణ , నల్లా శంకర్ , చిరువ్యాపారాల సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి రవి , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా , షేక్ ముక్తార్ మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో దత్త భక్తులు సుమారు మూడు వేల మంది స్వామి వారి మహా అన్నదానం లో పాల్గొని స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారు .

# ఒకే ఒక్కడు... 18,500 మొక్కలు





## పర్యావరణ యజ్ఞానికి బలరాముడి చిరుచేయూత

### సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 209 మొక్కలు నాటిన సీఎండీ బలరామ్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ ట్రీ మ్యాన్ అవార్డు గ్రహీత, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ ఆదివారం సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో స్వయంగా పార పట్టుకుని 209 మొక్కలను నాటి పర్యావరణ స్ఫూర్తిని చాటారు. దీనితో ఆయన రికార్డు స్థాయిలో 18, 500 మొక్కలు నాటడం పూర్తి చేశారు. దేశంలో ఈ విధంగా ఒక అత్యున్నత అధికారిగా ఉంటూ వేలాది మొక్కలు నాటిన ఘనత బలరామ్ కే దక్కుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్బన ఉద్గారాలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ కు దారి తీస్తున్న క్రమంలో వరదలు, కరవు లాంటి ప్రకృతి విపత్తులు తరచూ సంభవిస్తున్నాయని, ఇకనైనా మానవాళి మేల్కొని మొక్కలు నాటుతూ భూమాతను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాను స్వయంగా ఇప్పటివరకు ఆరు జిల్లాలలో 40 చోట్ల పైగా మొక్కలను పెద్ద సంఖ్యలో నాటానని ఇందులో 35కు పైగా మినీ ఫారెస్టులుగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని, ముఖ్యంగా నాటిన మొక్కల్లో 90 శాతంపైగా వృక్షాలుగా మారడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని సూచించారు. బలరామ్ ఐదేళ్ల క్రితం ఈ మొక్కలు నాటే మహా యజ్ఞానికి స్వీకారం చుట్టారు. 2019 జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కల్ని కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలోనాటడంతో ఈ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుండి ఆయన సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఖాళీ ప్రదేశాల్లో ప్రతి ఏడాది మొక్కలు నాటుతూ వస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఆయన 18 291మొక్కలు నాటారు. ఆదివారం ఆయన సింగరేణి థర్మాలు విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా అక్కడి ఖాళీప్రదేశంలో మరో 209 మొక్కలు నాటి 18,500 మైలురాయిని చేరుకున్నారు. తాను నాటిన మొక్కల ప్రదేశాలు అన్నిటికీ ఆయన జియో టాగింగ్ చేశారు. నిత్యం ఆ మొక్కలు ఎలా పెరుగుతున్నాయి అనేది తన కార్యాలయంలో జియో టాగింగ్ ద్వారా పరిశీలిస్తుంటారు. నేడు ప్రపంచానికి యుద్ధాల కన్నా పర్యావరణ విధ్వంసం వల్లనే ప్రమాదం ఎక్కువగా ఉందని, కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం పై శ్రద్ధ వహించాలని భూమాతను రక్షించుకోవడానికి నడుం కట్టాలని పిలుపునిచ్చారు.

# ధాన్యాన్ని సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలి

### రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) -** రైతులు పండించిన వరి ధాన్యాన్ని సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ 500 లు బోనస్ పొందాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధిలోని కారెగట్టు లో ఉన్న కొనుగోలు కేంద్రాన్నీ కొత్వాల సందర్శించారు. సొసైటీ కొనుగోలు కేంద్రం ఇంఛార్జిని కొనుగోలు ప్రక్రియ విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి కొత్వాల మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వమే ధాన్యానికి మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. రైతుల కోసం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, రైతు బోనస్, రైతులకు ఇన్సూరెన్స్ పథకం వంటి పథకాలతో ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.అనంతరం మారుమూల గిరిజన గ్రామమైన కారెగట్టులో కొత్వాల శ్రీనివాసరావు పర్యటించి, అక్కడి మహిళలతో, ప్రజలతో సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉంద్రాతి రవి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు యాకిరెడ్డి, వై వెంకటేశ్వర్లు, కొదుమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పరిమితులకు లోబడి ఐటిని రికవరి చేయాలి

### సిఐటియు ఆధ్వర్యంలో జిఎంకు వినతి




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) -** సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలో డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్/ న్యూ రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగంలో చేరిన వారికి పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్ట్ 1936 సెక్షన్ 7 ప్రకారము కార్మికుడికి జీతం నుండి కోతలు విధించాల్సివస్తే చట్ట ప్రకారం పరిమితులకు లోబడి 50 శాతం కంటే కోత విధించ కుడదని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిని ఒకవేళ సొసైటీ రికవరీ ఉంటే మరో 25 శాతం కోత విధించాలి, కార్మికుల కుటుంబ అవసరాలకు సరిపడా జీతాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు. సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలో డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్/ న్యూ రిక్రూట్మెంట్ ద్వారా ఉద్యోగంలో చేరిన వారికి ఐటి రికవరీలు ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 లో అధిక మొత్తంలో కోతలు విధించడం సరైంది కాదన్నారు. జూనియర్ కార్మికులు జనరల్ మజ్దూర్లు ఇతర జూనియర్ డిజిగ్నేషన్స్ వారికి కంపెనీ క్వార్టర్ కేటాయించిన అదే నెల నుండి క్వార్టర్కు సంబంధించిన ఐటి రికవరీలు చేయకపోవడంవల్ల సుమారు గత 5/6 సంవత్సరాలు గడిచినా తరువాత పేరుకుపోయిన బకాయిలు మొత్తం ఈ ఆర్థిక 2024-25 సంవత్సరంలో కోతలు విధిస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల కార్మికులు తమ పిల్లల ఫీజులు, కుటుంబ అవసరాలు నెల గడవడం కష్టంగా వుందని, కంపెనీ యాజమాన్యం చేసిన పొరపాటుకు కార్మికుల కుటుంబాలు జీవించడం భారంగా మారిందని పేర్కొన్నారు. కార్మికులకు ఎందుకు రికవరీ చేస్తున్నారు, ఎంత మొత్తం చెల్లించాలి అట్టి వివరాలు వ్యక్తిగత నోటీసు ద్వారా తెలియజేయాలన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి నవంబర్ వరకు ఎనిమిది నెలలగా కోత విధించిన ఎక్కువసొమ్మును తిరిగి వాపసు ఇచ్చి, ఇకముందు కూడా చట్టం అతిక్రమించకూడదని జూనియర్ కార్మికులకు జీతం చెల్లింపు చేయగలరని కోరారు. కార్మికులు కోరుకుంటే కొంత సొమ్మును అడ్వాన్స్ రూపేణా ఇచ్చి తదుపరి ఆర్థిక సంవత్సరంలో రికవరీ చేయగలరని కోరారు. ఇందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించి కార్మికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు.

# డిప్యూటీ సీఎం మర్యాదపూర్వకంగా కలిసిన వై వెంకటేశ్వర్లు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో ఆదివారం కాంగ్రెస్ నాయకులు జిల్లా పాల్వంచ స్థానికుడు వై వెంకటేశ్వర్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం నుండి శ్రీ రాములవారి ప్రసాదాన్ని ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భట్టి ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ఆ శ్రీరాముని సన్నిధిలో కోరుకున్నానని తెలియజేసారు. అదేవిధంగా గురుకులాలకు వాళ్లకు డైట్ కాస్మోటిక్ పెంపు చారిత్రాత్మకమని ఈ సందర్భంగా భట్టి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం చేయడం ధాతృత్వం మహాభాగ్యం

### అన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) -** నెలలో రెండు దఫాలుగా వచ్చే పౌర్ణమి, అమవాస్య రోజులను పురస్కరించుకొని పేద ప్రజలకు అన్నదానం చేయడాన్ని పలువురు అభినందిస్తున్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ఏర్పాటైన అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిసారి బస్టాండ్ సెంటర్లోని చిల్డ్రన్స్పార్క్ వద్ద ఏర్పాటు చేస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని గ్రూప్-2 పరీక్షల కారణంగా నేడు బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. ప్రతిసారి 700 నుండి 800 మంది వరకు అన్నదాన కార్యక్రమాన్ని అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ద్వారా చేపడుతున్నారు. ఈ శిబిరంలో భోజనం చేసిన ప్రతిఒక్కరు అన్నదాత సుఖీభవ అంటూ నిర్వాహకులందరిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు నాగసీతారాములు పాల్గొని నిర్వాహకులు చేస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తాటిపల్లి శంకర్బాబు, కంభంపాటి రమేష్, కొదుమూరి శ్రీనివాస్, పల్లపోతు సాయిబాబు, పల్లపోతు శ్రీనివాస్, మిట్టపల్లి పాండురంగారావు, గునిపాటి ఆనంద్, ఐత ప్రకాష్, ఎన్.సుదర్శన్, చారుగుండ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# సేవా బాధ్యతలు స్వీకరించిన జీఎం సతీమణి వీసం రమ





**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) -** ఇల్లందు ఏరియా నూతన సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్ అషోషియేషన్ (సేవా) అధ్యక్షురాలుగా వీసం రమ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వై.సి.ఓ.ఎ. క్లబ్, 24 ఏరియాలో ఏర్పాటుచేసిన పరిచయ కార్యక్రమంలో సింగరేణి సేవాసమితి ట్రైనర్స్, సేవా సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం వీసం రమ మాట్లాడుతూ జె.కె.ఓసి ప్రభావిత గ్రామా మహిళలకు, పురుషులకు సింగరేణి సేవాసమితి ద్వారా స్వయం ఉపాధి కల్పన కొరకు వివిధ రకాల వృత్తి నైపుణ్య కోర్సులలో ఉచ్చింతంగా శిక్షణ అందిస్తున్నామని, ఈ యొక్క శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందేలాగ కార్యాచరణ రూపొందిచుకోవాలని సేవా ట్రెయినీస్ను కోరారు. అదే విధంగా సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 17వ తారీఖున నిర్వహించబోయే వెల్ బేబీ షో కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల వలన 18న స్థానిక సిఈఆర్ క్లబ్ జెకెకాలనీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల జీ.వి.మోహనరావు, సేవాసమితి సమన్వయ అధికారి కె.సాయిస్వరూప్, సేవాసమితి కోఆర్డినేటర్ కోట సాంబయ్య, సేవా సభ్యులు, ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ సంబంధిత వ్యాధితో మహిళ మృతి

**వరుస కిడ్నీ సంబంధిత వ్యాధులతో మరణాలు**

**భయం గుప్పెట్లో అనంతారం గ్రామ ప్రజలు**



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - వరుసగా కిడ్నీ సంబంధిత వ్యాధుల మరణాలు సంభవిస్తుండటంతో ఆ గ్రామ ప్రజలు భయంతో వణికి పోతున్నారు. జూలూరుపాడు మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత మరణాలు సంభవిస్తున్నాయి. శనివారం సాయంత్రం అనంతారం గ్రామానికి చెందిన పునెం ప్రేమలత (28) అనే మహిళ మృతి చెందిది. ఆరు నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆమె వరంగల్ ప్రభుత్వ హాస్పిటల్ లో డయాలసిస్ చేయించుకునేందుకు వెళుతూ మరణించింది. గత కొన్ని రోజులుగా అనంతారం గ్రామంలో ఇది 3వ మరణం. గతంలో లక్ష్మి నారాయణ, నరేష్ అనే వ్యక్తులు కిడ్నీకి సంబందించిన వ్యాధి బారిన పడి మరణించారు. మరికొందరు గ్రామస్తులు డయాలసిస్ చేయించుకుంటున్నారు. వరుసగా కిడ్నీ వ్యాధుల బారిన పడటం, మరణాలు సంభవిస్తుండడంతో గ్రామస్తులు భయం గుప్పిట్లో జీవనం గడుపుతున్నారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి కిడ్నీ వ్యాధులతో మరణాలపై విచారణ చేయ్యాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. నీటి ద్వారా సమస్య లేక తినే ఆహారపదార్థాల సమస్య, వాతావరణం సమస్య ఏదైనా అధికారులు పరీక్షలు నిర్వహించి అధ్యాయనం చేసి గ్రామంలో ప్రజలను కిడ్నీ సంబంధిత వ్యాధుల సమస్యను పరిష్కరించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భావి భారత పౌరులను తీర్చిదిద్దే స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమానికి





**సింగరేణి సంస్థ సంపూర్ణ సహకారం అందిస్తుంది**

**డైరెక్టర్ (పిపి), పా జి.వేంకటేశ్వర రెడ్డి**

**పదవీ విరమణ వృత్తికే కానీ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యత్వానికి కాదు**

**"అలయ్ భాలయ్" సందర్భంగా సింగరేణి రిటైర్డ్ అధికారులు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి విభాగంలో పనిచేసి పదవీ విరమణ చేసిన అధికారులు, ఉద్యోగులుఅందరూ కలిసి ఆదివారము కొత్తగూడెం లోని సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్‌పార్క్‌లో "అలయ్ బలాయ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సంస్థ డైరెక్టర్ (పిపి) అండ్ పా జి.వేంకటేశ్వరరెడ్డి, విశిష్టఅతిధిగా సంస్థ రిటైర్డ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) జే.వి.దత్తాత్రేయులు, పదవీ విరమణ పొందిన పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్, మాజీ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పా జి.వేంకటేశ్వరరెడ్డి ముందుగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకావిష్కరణ చేసి అనంతరం బేడెన్ పవల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అలయ్ బలాయ్ కార్యక్రమం ఏర్పాటు చేసి గత 20ఏళ్ల నుంచి రిటైర్డ్ అయిన వారందరూ చాలా ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకోవటం చాలా సంతోషం అని ఈ సంధర్భముగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్కౌట్స్ విద్యార్థులకు దేశ భక్తి , నాయకత్వ లక్షణాలు మరియు విపత్తుల సమయం లో ధైర్యముగా ముందుకు వెళ్ళి సేవ చేసే విధముగా మొత్తంగా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం అలవరచుకునేలా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం దోహద పడుతుందని, అందుకే యువత ను మరింతగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని ఇందుకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ అండ్ మాజీ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీలు మాట్లాడుతూ భారత్ స్కౌట్స్- గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నామని తెలుపుతూ వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. అదే విధముగా సమాజహిత కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సింగరేణి రోవర్లు ఎన్నో సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు. ఇలాంటి అలయ్ బలాయ్ కార్యక్రమాల పరస్పర యోగ క్షేమాలు ఆరోగ్యం ఉత్తేజ భరితం కావడానికి దోహద పడుతుందని వారు పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పర్సనల్ డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ అండ్ మాజీ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీలు కె.బసవయ్య, ఏ.ఆనందరావు, చంద్రమౌళి, పురుషోత్తమ్, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్రప్రసాద్, డివై.పిఎం అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ కమిషనర్ బి.సుశీల్‌కుమార్, డివై.పిఎం బి.గట్టుస్వామి, సీనియర్ స్కౌట్ అండ్ గైడ్స్ ప్రతినిధులు పచ్చరామకృష్ణారావు, దేవేందర్, రాజారావు, భీమయ్య, గాజుల శ్రీనివాస్, మహమ్మద్ ఖాసీం, హేమావతి, హెచ్.లక్ష్మీనారాయణ, రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో మెనూ, కాస్మోటిక్ చార్జీల పెంపుతో ప్రజలు హర్షం

**సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న ప్రజా ప్రభుత్వం**

**కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలున్నారు :మంగీలాల్ నాయక్**



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు మెనూ,కాస్మోటిక్ చార్జీలను పెంచుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేయడంతో ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్‌నాయక్ అన్నారు. మెనూ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను రెండు వందలకు పెంచి బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకుందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ప్రకటించని హామీలను సైతం నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెంచలేదని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ అగ్రభాగాన నిలిచిందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ ఇచ్చి తీరుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీల్లోని గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, మరికొన్ని పథకాలను అమలు జరిపేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. ఇచ్చిన హామీలను, గ్యారెంటీలను మాట తప్పకుండా అమలు చేస్తుందనే నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ తెలిపారు.

# సింగరేణికి పర్యావరణ మైనింగ్, సోలార్ అమలులో ఎనర్షియా ఫౌండేషన్ అవార్డు





**ఈ నెల 20న విశాఖపట్నంలో ప్రదానం చేయనున్న నిర్వాహకులు**

**హర్షం వ్యక్తం చేసిన సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - పర్యావరణహిత సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో కూడా విశేషమైన సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక అవార్డు దక్కినందుకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం, దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్ధారక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ వారు ఎంపిక చేసి ప్రతీ ఏడాది పురస్కారాలను ప్రదానం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ఈ ఏడాది "ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్" కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఈనెల 20వ తేదీన ఎనర్షియా ఫౌండేషన్ వారు విశాఖపట్నంలో నిర్వహించే తమ జాతీయ స్థాయి 17వ బహుమతి ప్రదానోత్సవ వేడుకలలో సింగరేణికి అందజేయనున్నారు. పర్యావరణ హిత మైనింగ్‌కు పెద్దపీట వేస్తూ సుస్థిర మైనింగ్ ను విజయవంతంగా నిర్వహించటమే కాకుండా సంప్రదాయేతర ఇంధన వనరుల్లో ఒకటైన సోలార్ విద్యుత్తు ఉత్పాదనను చేపట్టి విజయవంతంగా ముందుకు వెళ్తున్న సింగరేణి సంస్థ ను ఈ రంగాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమ సంస్థగా తమ అవార్డుల కమిటీ నిర్ణయించిందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ శ్రీ ఆర్.త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. అలాగే ఒడిశాలో నైనీ బొగ్గు గనికి అనుబంధంగా పర్యావరణహితంగా 1600 మెగావాట్ల అత్యాధునిక సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ చేపట్టే ప్రతిపాదన, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటు కు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ తదితర చర్యలతో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ 6 కోట్లకు పైగా మొక్కలు నాటడమే కాక వాటిని వనాలుగా పెంచుతోందన్నారు. అలాగే పర్యావరణహిత మైనింగ్ పద్ధతులైన సర్ఫేస్ మైనర్, కంటిన్యూయస్ మైనర్, ఇన్ పిట్ క్రషర్ అండ్ కన్వేర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను బొగ్గు ఉత్పత్తిలో వినియోగిస్తూ ఆదర్శ కంపెనీగా నిలుస్తోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే 245 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లను పలు ఏరియాల్లో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తోందని, తద్వారా తన థర్మల్ విద్యుత్ వినియోగాన్ని సగానికి పైగా తగ్గించుకొని పర్యావరణకు దోహదపడుతోందని కొనియాడారు. సింగరేణి థర్మల్ ప్లాంట్ లో ఉత్పత్తి అయ్యే బాటమ్ యాష్, ఫ్లై యాష్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ పర్యావరణానికి దోహదపడుతోంది.

**సింగరేణి పర్యావరణహిత చర్యలకు గుర్తింపు - సీఎండీ ఎన్. బలరామ్**

ఎనర్షియా వారు ప్రకటించిన ఈ జాతీయ స్థాయి అవార్డు సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని, సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటించారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో అమ్మవారినీ దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ స్థపతి గణేషన్

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పెద్దమ్మతల్లిని తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ స్థపతీ పేరుమాళ్ గణేషణ్ ఆదివారం అమ్మవారిని దరి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో నిర్మాణంలో కల శ్రీ శివాలయం, శివాలయం, అన్నదానసత్రం, కమ్యూనిటీల్, ఇతర నిర్మాణపనులను పరిశీలించి కాంట్రాక్టర్ వారికి సూచనలు అందచేశారు.





## పెద్దమ్మగుడిలో వైభవంగా “చండీహెూమం”

పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో “చండీహెూమం” దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో ఆదివారం నిర్వహించారు. “ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహెూమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హెూమంలో 21 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516/- రుసుము చెల్లించి చండీహెూమంలో పాల్గొన్నారు. చండీహెూమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహెూమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. అదేవిధంగా సామూహికి సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం చండీహెూమం చేసుకున్న, వ్రతంలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు.

# కరకగూడెంలో పెద్దపులి సంచారం..



**పెద్దపులి అరుపులతో రఘునాదపాలెం గ్రామస్తులు ఆందోళన**

**పులి పాదముద్రలనుగుర్తించిన అటవీశాఖాధికారులు**

**జిల్లాలో ఏజెన్సీ ప్రాంతవాసుల్లో ఆందోళన**

**కరకగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో గత రెండు రోజుల నుంచి పెద్దపులి సంచారం చేయడంతో ఆ ప్రాంతంలోగ్రామస్తులందరు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని ముఖ్యంగా కరకగూడెం మండలంలోని అడవుల్లో పెద్దపులి శని, ఆదివారాల్లో సంచరించడంతో ఆ ప్రాంత వాసుల్లో కలకలం రేపుతోంది. అడవిలో పెద్దపులి అరుపులు వినపడటంతో కరకగూడెం మండలంలోని రఘునాదపాలెం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఒక్కసారిగా ఆందోళనకు గ రయ్యారు. దీంతోపాటుగా జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలైన ఆళ్లపల్లి, గుండాల, పినపాక మండల సరిహద్దు ప్రాంతాల్లోని అడవుల్లో పులి సంచరించడం పై సమాచారం తెల చేసుకున్న ఏజెన్సీ ప్రాంత వాసుల్లో మరింత ఆందోళన మొదలైంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు పెద్ద ఎత్తున పెద్దపులి గురించి చర్చించుకుంటున్నారు. ఈ ప్రాంతంలోని ఆటవీశాఖాధికారులు అప్రమత్తమై అడవుల్లో పులిసంచరించడాన్ని పసిగట్టి ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ప్రజలను కూడ అప్రమత్తం చేస్తున్నారు. పులి తిరుగుతుందని ఆయా ప్రాంతాలకు సంబంధించిన గ్రామస్తులు ఆడవుల్లోకి వెళ్లవద్దని అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి పొలాల్లో పనులకు కూడ వెళ్లవద్దని తగిన జాగ్రతలు తీసుకోవాలని గ్రామస్తులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందచేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమాచారాన్ని ఇచ్చి ఆయా గ్రామాల్లో పెద్దపులి సమాచారాన్ని తెలియచేయాలని కోరుతున్నారు. ప్రధానంగా రమునాథపాలెం గ్రామసమీపంలో ఆదివారం ఉదయం పెద్దపులి అరుపులు వినిపించడంతో ఆందోళనకు గ సరైన గ్రామస్తులు ఆటవీశాఖాధికారులకు వెంటనే సమాచారాన్ని అందించారు. వెంటనే ఆటవీశాఖ రేంజర్. సెక్షన్ ఆఫీసర్లు గోవిందు, సూర్యం, కొండలు తన సిబ్బందితో రమువాడపాలెం అటవీ ప్రాంతంలో పెద్దపులికోసం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దపులి పాదముద్రలను సైతం పరిశీలించారు. శుక్ర, శనివారాల్లో పెద్దపులి గొల్లగూడెం నార్త్బైట్ కంపార్టుమెంట్ 2 పంగల్వాగులో పెద్దపులి పాదముద్రలను ఆటవీశాఖాధికారులు సేకరించారు. ఇదిలా ఉండగా అభయారణ్యంలో పెద్దపులి తిరగడంతో ఉక్కసారిగా ఏజెన్సీ గ్రామాలు ఉలిక్కిపడ్డాయి. అభయారణ్యం అంటే సరిహద్దులో ఉన్నటువంటి ములుగుజిల్లాతోపాటుగా వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం గొల్లగూడెం నార్త్బైట్ కంపార్టుమెంట్– 2 వంగ నాగులో పెద్దపులి పాదముద్రలను అటవీశాఖాధికారులు సేకరించారు. ఇదిలా ఉండగా అభయారణ్యంలో పెద్దపులి తిరగడంతో ఒక్కసారిగా ఏజెన్సీ గ్రామాలు ఉలిక్కి పడ్డాయి. అభయారణ్యం అంటే సరిహద్దులో ఉన్నటువంటి ములుగుజిల్లాతోపాటుగా వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ నుంచి ఇల్లెందు, టేరులవల్లి, ఆళ్లపల్లి, గుండాల, నర్సంపేట, కరకగూడెం, అశ్వాపురం, పినపాక, భద్రాచలం, అశ్వరావుపేట, చంద్రుగొండ, ములకలపల్లి తదితర మండలాలతోపాటుగా భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం తదితర మండలాల్లో అభయారణ్యం ఉంది. వాస్తవంగా అభయారణ్యం ప్రాంతం లోకి ఎవరు వెళ్లేందుకు అనుమతులు లేవు. ఎట్టి పరిస్థితుల్లో అభయారణ్య ప్రాంతంలో క్రురమృగాలైన పెద్దపులి, చిరుతపులులతోపాటుగా ఇతర అటవీ జంతువులు సైతం సంచరిస్తుంటాయి. అలాంటి అభయారణ్యం ప్రాంతమైన అడవుల్లోకి ప్రజలు కానీ పశువులు కానీ ఆ ప్రాంతాలకు వెళ్లడానికి వీలు లేకుండ అనుమతులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వరు. అభయారణ్యం అంటేనే ప్రజలు సంచరించేందుకు అనుమతులు లేని దట్టమైన అరణ్యమని అర్థం. అలాంటి ప్రాంతంలోకి పులి సంచరించడం సరిహద్దు అటవీ గ్రామాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరో పక్క ఆళ్లపల్లి, గుండాల్లో కూడ పెద్దపులి పర్యటించడం పట్ల మరొక పులి సంచరిస్తుందని గూడ అటవీశాఖాధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తోన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు. పెద్దపులి రోజుకు 200 కిలోమీటర్లు ప్రయాణం చేస్తుందని, దాని ఆహారానికి ఏదో ఒక జంతువును బలి తీసుకొని మూడు రోజులపాటు ఆహారాన్ని పులి తినే అవకాశాలు ఉండటం వల్ల ఆటవీ ప్రాంతాల్లోనే లి సంచరించడం జరుగుతుందని విశ్వసనీయ సమాచారం మొత్తం మీద పెద్దపులి సంచరించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగుజిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఒక్కసారిగ ప్రజల్లో అలజడి ప్రారంభమైంది.

## ఫారెస్ట్ రేంజర్ ఉపేందర్ వివరణ..

పెద్దపులి సంచరించడాన్ని కరకగూడెం ఫారెస్ట్ రేంజర్ ఉపేందర్ ను వివరణ కోరగా డిసెంబర్ నెల నుంచి ఫిబ్రవరి నెల వరకు బీట్ (ఎద) కోసం ఆడపులి కోసం చత్తీస్ గడ్ నుంచి వాజేడు, ఏటూరునాగారం, మల్లూరు ఆటవీ ప్రాంతం నుంచి కరకగూడెం మండలం, ఆళ్లపల్లి మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుందని తెలిపారు. పెద్దపులి ఎటువంటి హానిచేయదని అడవిలోకి వెళ్తే పశువులపై దాడిచేసి చంపిన ఆ పరిసరాల్లో సంచరిస్తుందని, మళ్లీ చంపిన పశుమాంసం కోసం వచ్చి ఆ పులి మాంసాన్ని భుజిస్తుందని తెలిపారు. మృతి చెందిన పశువుకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇస్తుందని, మృతి చెందిన పశువుపై విషప్రయోగాలు చేయవద్దని హెచ్చరించారు. అది చట్టరీత్య నేరమన్నారు. పెద్దపులి ఈ ప్రాంతం నుంచి చిరుమళ్ల, రాయన్నపేట, జానంపేట వైపుకు కానీ మోతే, రేగళ్ల, ఆళ్లపల్లి వైపుకు కానీ నర్సింహసాగర్, మంగపేట, మల్లూరువైపుకు కానీ సంచరించవచ్చని లేద ఈ ప్రాంతాల్లో సంచరివచ్చని ఆయన వివరించారు. ఆటవీ ప్రాంతాల్లోని ఈ మండలాల్లో పెద్దపులి సంచరిస్తున్న సందర్భాల్లో అటవీ సమీపంలోని గ్రామాల్లో పంచాయతీ అధికారుల ద్వారా అయా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు, పశువుల కాపర్లు ఎవరు కూడ అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.